SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

304093

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్‌తో వ్యంగ్య చిత్రాలతో
కాకా సిరీ వార్తలతో వెలువడుతున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

సినిమా ఆ కొనదలిచారా ?
ఆంధ్ర, రాయలసీమ, నైజాము, ఒరిస్సాలు తెలుగుచిత్రములు(కలర్‌తోకూడ)మరియు రాయలసీమకు హిందీ చిత్రములు నాలుగు వేలనుండి లక్షల రూపాయల విలువలో లభించును. చిల్లాలవారీగా కూడ దొరుకును.
P. S. R. ఆ జనేయులు
ఫిలిమ్ ఏజంట్, 26—13 29/1
గాంధీనగరం, విజయవాడ— 3 ఫోన్ : 73959

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 11—1—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 278 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

భారత్, బంగ్లాదేశ్‌ల మైత్రి అవిచ్ఛిన్నం, శాశ్వతం

ఢిల్లీ సన్మాన సభలో షేక్ ముజీబ్ ప్రకటన : జన్మ జన్మలకు భారత్‌కు ఋణపడి వుంటామని ఉద్ఘాటన

తన విడుదలకు కారకురాలైన ఇందిరా గాంధికి స్వయంగా కృతజ్ఞత చెప్పుకోవలచినట్లు వివరణ

న్యూఢిల్లీ, జనవరి 10 :

భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య మైత్రి చిరస్థాయి కాగలదని వంగ బంధు షేక్ ముజిబుర్ రెహమాన్ నేడు లండన్ నుంచి ఇక్కడకు వచ్చిన వెంటనే ప్రకటించారు. బంగ్లాదేశ్ ప్రజలు కష్టకాలంలో వున్నప్పుడు భారత ప్రజలు ప్రభుత్వం వారిని ఆదుకొనడం జరిగిందని, ఇందుకుగాను బంగ్లాదేశ్ ప్రజలు భారత్‌కు శాశ్వతంగా ఋణపడి వున్నారని ఆయన పేర్కొన్నారు.

తన గౌరవార్థం ఇక్కడి గారిసన్ గ్రౌండ్స్‌లో జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగసభలో షేక్ ప్రసంగిస్తూ భారత, బంగ్లాదేశ్‌లమధ్య మైత్రి సోదరుల మైత్రిలా శాశ్వతంగా మనగలదన్నారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి భారత ప్రజలు, ప్రభుత్వం చూపించిన సానుభూతి, ప్రదర్శించిన అవగాహన, చేసిన త్యాగాలవల ఉభయుల సంబంధాలు దృఢ యినాయని అన్నారు.

తన విముక్తిని కాంక్షించినందుకు భారత ప్రభుత్వానికి,ప్రజలకు తాను, తన దేశ ప్రజలు ఎంతగానో ఋణపడి ఉన్నారని ఆయన వెలియజేశారు.

తన విడుదలనుసాధించడానికి, బంగ్లాదేశ్‌లో భాధితప్రజలకు సాయపడడానికి శ్రీమతి ఇందిరా గాంధి శాయశక్తులా కృషి చేశారని, ఆమెకు, ఆమె దేశీయులకు తన ప్రభుత్వం ఋణపడి ఉన్నదని, ఈ సంగతిని తాము జన్మ జన్మలకూ మరువలేమని ఆయన అన్నారు.

భారతప్రభుత్వము ఇటీవలనే సంపాదించిన మెర్సీడ్స్—600 కారులో వంగబంధు గారిసన్ గ్రౌండ్సుకు చేరుకోగానే జనసమూహం లేచి నిలబడి హర్షధ్వానాలతో బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. జై బంగ్లా అనే నినాదాలు మిన్నుముట్టాయి. షేక్ తన సొంత పద్ధతిలో కుడి చేతిని పైకెత్తి ప్రత్యభివాదం చేశారు. షేక్ వెంట ప్రధాని ఇందిరాగాంధి కూడా వచ్చారు.

షేక్ వేదిక దగ్గరకు రాగానే ఫోటోగ్రాఫర్లు ఫ్లాష్‌బల్బులు ఆయనకు రెండు నిముషాల సేపు చుట్టుముట్టారు. ఈలోగా బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ సమద్ ఢిల్లీలోని బంగ్లాదేశ్ దవుత్య కార్యాలయాధిపతి శ్రీ హెచ్. ఆర్. చౌధరి, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వేదికపైకి వెళ్లిపోయారు. పది అడుగుల ఎత్తున నిర్మించబడిన వేదిక శోభాయమానంగా అలంకరించబడింది. మూడే మూడు బొత్తాలు ఉన్న నల్లటి వోవర్‌కోట్‌ను ధరించిన షేక్ ముజిబుర్‌రహమాన్ ఆంగ్లంలో ప్రసంగించడం ప్రారంభించి "ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారూ, సోదర సోదరీమణులారా" అన్నారో లేదో సభికులలో ఒక వర్గంవారు వంగ భాషలో "ప్రసంగించండి" అంటూ విజ్ఞప్తి చేశారు.

షేక్ వారి కోరికను మన్నించి వంగ భాషలో మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీల వారు ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు. హుందాతనంతోను, స్వేచ్ఛగాను, గౌరవప్రదంగాను జీవించాలని కోరుకొనడమనే "శాంతం" చేసిన శాంతికాముకులయిన ప్రజలపై చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పైశాచికత్వం విరుచుకునివడినదని షేక్ ఉద్వేగపూరిత మైన స్వరంతో అన్నారు.

"నా సోదర, సోదరీమణులారా" అంటూ షేక్ ప్రసంగాన్ని ప్రారంభించి "జరిగిన చరిత్ర చాలా వరకు మీకు తెలుసు. బంగ్లాదేశ్ ప్రజలపై గైకొనబడిన ఆకస్మికచేష్టలు, భయోత్పాత చర్యలు చరిత్రలో కనీవినీ ఎరుగనటువంటివి. దాదాపు పదిలక్షల మంది ప్రజలు హతమార్చబడ్డారు. కోటి మంది ఇండియా, వాకీయా వదలిపెట్టి భారత్‌లో తలదాచుకోవలసి వచ్చింది" అని అన్నారు.

నాకు ప్రజాస్వామ్యంలోను, సామ్యవాదంలోను, లౌకిక వాదంలోను విశ్వాసం ఉన్నది. ప్రపంచమంతటా గల శాంతికాముక ప్రజల నుంచి సకల సహాయం మాకు లభిస్తుందని నేను ఆశిస్తున్నాను అని షేక్ ప్రకటించారు.

ప్రజాస్వామ్యం, సామ్యవాదం లౌకిక వాదాల పట్ల తనకు విశ్వాసం, భారత్ అనుసరిస్తున్న అవే సిద్ధాంతాల మూలంగా, మానవతా దృక్పథం మూలంగా కలిగినదని ఆయన చెప్పారు. తన దేశ ప్రజలను విముక్తులను కావించడంలో భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, భారత ప్రజలు, భారత రక్షణ దళాలు చేసిన సహాయాన్ని తాను, తన ప్రభుత్వం ఎన్నటికీ మరచిపోలేమని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ ఉద్యమం పట్ల భారత్ చూపించిన సానుభూతి, ప్రదర్శించిన అవగాహన విస్మరించజాలనిదని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తానీ సేనలు లొంగిపోవడానికి రెండు

(మిగతా 4 వ పేజీలో)

భారత సైన్యానికి షేక్ కృతజ్ఞతలు

న్యూఢిల్లీ, జనవరి 10 తన జాతికి విముక్తి కలించడంలో భారత సాయుధ దళాలు నిర్వహించిన పాత్రకు బంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ తమ త్రివిధ బలాల అధిపతులకు స్వయంగా కృతజ్ఞతలు తెలిపారు.

షేక్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చి తమకు త్రివిధ బలాల అధిపతులను ఆయన పరిచయం చేశారు. అప్పుడు షేక్ మొదటగా జనరల్ మానెక్‌షాతో మాట్లాడుతూ, బంగ్లాదేశ్ విముక్తి సాధనలో ప్రముఖ పాత్ర నిర్వహించిన భారత సైన్యానికి ముఖ్యంగా జనరల్ మానెక్‌షాకు తాను ఎంతో కృతజ్ఞుడనని అన్నారు ఆ తర్వాత ఆయన ఆడ్మిరల్ నందాను, ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్‌ను కలుసుకొన్నారు

రాష్ట్రపతిభవన్‌లో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గౌ 40 నిముషాల సేపు మనసువిప్పి సంభాషణలు జరిపిన అనంతరము బంగ్లాదేశ్ నాయకుడు విలేఖరులతో మాట్లాడుతూ, అందరితో మైత్రిని కోరుతూ, ఎవరిపట్ల ద్వేష భావం పోషించరాదన్న విధానాన్నే తమ పార్టీ, ప్రభుత్వము అనుసరిస్తాయని అన్నారు.

శ్రీమతి గాంధితో చర్చల పట్ల తాను సంతృప్తి చెందినట్లు ఆయన ప్రకటిం

మిగతా4వ పేజీలో

బాంగ్లాదేశ్‌కు అన్ని దేశాల గుర్తింపు: షేక్ ఆశాభావం

అందరితో మైత్రి తమ ప్రభుత్వ విధానమని ప్రకటన: శ్రీమతి గాంధితో చర్చలపట్ల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 10 :

ప్రపంచంలోని ప్రతి దేశం వాస్తవ పరిస్థితిని అంగీకరించి నూతనంగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్ రిపబ్లిక్‌ను గుర్తించగలదని తాను భావిస్తున్నానని బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ సంబంధాలు పూర్తిగా తెగతెంపులు: ముజిబ్ ప్రకటన

బంగ్లాప్రజల ఊచకోతకుకారకుల పై విచారణ:డాకాలో బంగబంధు ఉద్ఘాటన

డాకా, జనవరి 10 :

సర్వసత్తాక ప్రతిపత్తిగల స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరించిందని, పాకిస్తాన్‌తో తమకు యిక ఎలాంటి సంబంధాలు ఉండబోవని, బంగ్లా బంధు షేక్‌ముజిబుర్ రెహమాన్ నే డిక్కడ ఉద్ఘాటించారు.

తొమ్మిది మాసాల పాటు పాకిస్తాన్ నిర్బంధంలో వుండి నేడిక్కడకు తిరిగి వచ్చిన షేక్ ముజిబుర్ రహమాన్‌కు బంగ్లా ప్రజలు విజయోత్సాహ సంభ్రమాలతో ఆపూర్వ స్వాగతమిచ్చారు. చారిత్రాత్మకమైన రేస్ కోర్సు మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో నూతన రిపబ్లిక్ అధ్యక్షుడుగా తమ ప్రజలనుద్దేశించి ఆయన తొలి ప్రసంగం చేశారు. ఈ సభకు దాదాపు పది లక్షల మంది హాజరయ్యారు.

బంగ్లాదేశ్ అవతరించడం జరిగి హేయంగల యిక వెనుకంజ అన్నది లేదని షేక్ ఉద్ఘాటించారు.

అతిక్రమ ప్రజాభీష్టం దిక్కులు పిక్కటిల్లేట్లు, హర్షధ్వానాలు చేసి, తమ ప్రియతమ నాయకుని ప్రకటనను బలపర్చారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్ ల మధ్య ఏదో ఒక రకమైన సంబంధాలు వుండాలని షేక్ అధ్యక్షుడు భుట్టో తమకు సూచించారని షేక్ అన్నప్పుడు ప్రజానీకం సిగ్గు సిగ్గు అని కేకలు వేశారు.

ఏదో ఏదైనా సరే మీరాట బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని కొల్లగొట్టజూస్తే అది జరగనివ్వబోమని భుట్టోను షేక్ హెచ్చరించారు.ఈ విషయం గుర్తుంచుకోండి అని ఆయన పాక్ నాయకులకు స్పష్టం చేశారు.

తాము క్షమాపణ వేడుకోవాలని తాము భయపడుతూ వుండగా పాక్ అధికారులు కోరారని కాని తాము వారిని అసహ్యించుకుని ఆ కోర్కెను నిరాకరించామని బంగబంధు అన్నారు. వారిని క్షమాపణ కోరడం అంటే పోరాటం సాగిస్తున్న నా ప్రజలను, నా ప్రియతమ బంగ్లాదేశ్‌ను,నన్ను నేను మోసగించుకోవడం, అవమానించుకోవడం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లమధ్య శ్రీ భుట్టో కోరిన సంబంధం యింకపంతమాత్రం సాధ్యపడదని బంగబంధు షేక్ ముజిబుర్‌రహమాన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

"సంబంధం శాశ్వతంగా తెగి పోయింది. మీరు ప్రశాంతంగా బ్రతకండి, మమ్మల్ని ప్రశాంతంగా బ్రతకనివ్వండి" అని ఆయన అన్నారు.

చారిత్రాత్మకమైన రేస్‌కోర్సు మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

నూతనంగా ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌ను స్థాపించి చేయడంకోసం శ్రీ భుట్టో ఏ దేశం సలహాపైనైనా దుర్మార్గపు పనులు చేయడానికి ప్రయత్నిస్తే అది సాగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. "నేనిప్పుడు నా ప్రియతమ బంగ్లా భూమిలో వున్నాను. నా శరీరంలో ఆఖరి రక్తపు చుక్క పుప్పలకు నేను నా దేశపు స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి పోరాడతాను" అని ఆయన ఉద్ఘాటించారు.

బంగ్లా భూమిలో పాకిస్తానీ సైనికులు సాగించిన కిరాతక కృత్యాలను గురించి ప్రస్తావించినప్పుడు షేక్‌ముజిబ్ కంట నీరు తిరిగింది. పాకిస్తాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు. "మీరు లక్షలాది మంది నా దేశస్థులను చంపారు. మా తల్లులను, సోదరీమణులను అవమానించారు. లెక్కపెట్టరానన్ని యిండ్లను తగులబెట్టారు. నా ప్రజలు కోటి మందిని పొరుగున వున్న భారత్‌కు తరిమి వేశారు. అయినప్పటికీ నాకు మీ మీద ద్వేషం లేదు. మీ స్వాతంత్ర్యం మీరు వుంచుకోండి. మమ్మల్ని స్వతంత్రంగా వుండనివ్వండి."

సోషలిజం, ప్రజాస్వామ్యం, మతాతీత తత్వం బంగ్లాదేశ్ జాతీయ విధానంలో భాగంగా వుండగలవని షేక్ ముజిబ్ ప్రకటించారు.

బాంగ్లాదేశ్ పత్రికలకు షేక్ కృతజ్ఞత

న్యూఢిల్లీ, జనవరి 10: బంగ్లాదేశ్‌లో ఇంతకాలం జరిగిన ఘోర కృత్యాలను ప్రజల దైన్యస్థితిని ప్రపంచానికి కళ్లకు కట్టేట్లు ఎప్పటికప్పుడు చిత్రిస్తూ చేసిన సహాయానికి దేశ విదేశీపత్రికలకు షేక్ ముజిబ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాంగ్లాదేశ్ ప్రజకు స్వయంగా కృతజ్ఞత తెలుపుకునేందుకే ఢిల్లీ వచ్చాను

వాలం విమానాశ్రయంలో షేక్ ముజీబ్ ప్రకటన

బంగ్లా బంధుకు రాజమర్యాదలతో ఘనస్వాగతం

ప్రపంచ రాజ్య కూటమిలో బంగ్లాదేశ్ సముచిత స్థానాన్ని ఆక్రమించగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 10:

బంగ్లా బంధు షేక్ ముజిబుర్ రహమాన్ సోనార్ బంగ్లాలో స్వజనాన్ని కలుసుకునేందుకు వెళుతూ మార్గమధ్యంలో నేటి ఉదయ ఢిల్లీలో దిగినప్పుడు ఆయనకు ఆనందోద్వేగ పూరితమైన అఖండ స్వాగతం లభించింది.

"ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహోదాత్తమైన నాయకత్వం క్రింద నడుస్తూ, 'నా ప్రజలకు' అత్యంత ఆప్తమిత్రుడుగా తోడ్పడిన మహత్తర భారత ప్రజలకు, ప్రభుత్వానికి స్వయంగా కృతజ్ఞతలు తెలుపుకోవానికి, నేను కలలుగన్న సోనార్ బంగ్లా వెడుతూ ఇక్కడికి వచ్చాను" అని షేక్ ముజిబ్ ప్రకటించారు.

స్వతంత్ర బంగ్లాదేశ్ అధినేతగా మొట్టమొదటిసారి ఇక్కడకు విచ్చేసిన షేక్ ముజిబుర్ రహమాన్‌కు రాజలాంఛనాలతో సమున్నత స్థాయిలో ఉత్సాహంతో సాదికారికమైన స్వాగతం ఇవ్వబడింది. స్వాగతమివ్వడానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ సమద్ ప్రభృతులు నేతలు వచ్చారు.

పశ్చిమ పాకిస్తాన్ వలస పాలనను తుదముట్టించడంలో చేతులు కలిపి ఆ లక్ష్యాన్ని సాధించిన ఉభయ దేశాలకు మహదానందాన్ని కలిగించేట్లుగా జై బంగ్లా, జైహింద్ నినాదాలు దిక్కులు పిక్కటిల్లాయి. జనసందోహం సంతోష పారవశ్యంతో జంతి, గులాబి రేకులతో పుష్పవృష్టి కురిపించింది. బంగ్లాదేశ్, భారత ప్రజల స్నేహం అవిచ్ఛిన్నం శాశ్వతం అని రాష్ట్రపతి ఉద్ఘాటిస్తూండగా, అందరుకు సంకేతంగా సోనార్ బంగ్లా, జనగణమన జాతీయగీతాలు ఆలాపించబడినాయి. ఈ రెండు జాతీయ గీతాలు వ్రాసినవారు ఈ ఉభయ దేశాలు తమ జాతీయ మహకవిగా గౌరవించుకుంటున్న గురుదేవుడు రవీంద్రనాథ్ టాగూర్.

షేక్ ముజిబుర్ విమానాశ్రయంలో కన్నుల్తగా ప్రసంగిస్తూ ఈ 9 నెలల్లోనూ తన ప్రజలు నిర్బంధం నుంచి స్వాతంత్ర్యానికి, స్థైర్యం నుండి ఆశ ధ్యేయానికి పయనించారని చెబుతూ, ఇన్ని నెలలుగా తన ప్రజలు దుర్భర మైన కష్టాలను అనుభవించినప్పటికీ తన మనస్సులో ఎవరిపైనా ఎటువంటి ద్వేషమూ లేదని స్పష్టం చేశారు.

షేక్ ముజిబుర్‌రహమాన్ ఈ ఉదయం పాలం విమానాశ్రయంలో దిగగానే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ఎదురేగి స్వాగతమిచ్చారు. లండన్‌నుంచి ఆయనను ఢిల్లీ తీసుకువచ్చిన బ్రిటిష్ రాయల్ ఎయిర్‌పోర్స్‌కామెట్‌విమానంవిమానాశ్రయంలో వాలగానే షేక్ ముజీబ్ గౌరవార్థం 21 సార్లు శతఘ్నులు ప్రేలాయి. ఆయన విమానం నుంచి దిగగానే జై బంగ్లా నినాదాలు దిక్కులు మార్మోగాయి.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి స్వాగతమిచ్చిన తరువాత షేక్ ముజీబుకు బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ సమద్ స్వాగతం చెప్పారు.

త్రివిధ సైనిక బలాలకు చెందిన 150 మంది సైనికులు సమర్పించిన గౌరవాభివందనాన్ని షేక్ ముజిబ్ స్వీకరించారు. గౌరవాభివందనాన్ని స్వీకరించే ముందు షేక్ ముజిబ్ కేంద్ర మంత్రులతోనూ, స్వాగతానికి వచ్చిన తదితర ప్రముఖులతోనూ కరచాలనం చేశారు.

రాష్ట్రపతి ప్రసంగం

షేక్ ముజిబుర్‌రహమాన్‌కు స్వాగతం చెబుతూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇలా అన్నారు :

షేక్ ముజిబుర్‌రహమాన్‌ను మనదేశానికి ఆహ్వానించి స్వాగతమివ్వడం నాకు అత్యంత ఆనందదాయకంగా ఉంది. నా ప్రభుత్వము, నా ప్రజలు ఈ క్షణంకోసం ఎంతో ఎదురు చూశారు. మానవ స్వేచ్ఛా-స్వాతంత్ర్య పోరాటంలో క్లేశానికి, త్యాగానికి ప్రతిమూర్తి షేక్ ముజిబ్. స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరించే ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో విరుపు మైనమైన సంఘటన. ఈ నూతన బంగ్లాదేశ్‌కు విమ్మరిచ్చి జనకుడుగా ప్రకటించడం ఎంతో సముచితంగా ఉంది. ఏడున్నర కోట్ల బంగ్లాదేశ్ ప్రజలు మహోన్నతమైన మీ నాయకత్వం క్రింద నడుస్తూ, మీయందు అచంచలమైన విశ్వాసాన్ని కలిగి సాగించిన పోరాటంవల్లనే సోనార్ బంగ్లా అవతరించింది ఈ బంగ్లాదేశ్ ప్రపంచ రాజ్య కూటమిలో గర్వకారణమైన సముచిత స్థానాన్ని వహించ

(మిగత 4 వ పేజీలో)

14 వ తేదీ ఉదయం 9-54 ని. ఆటతో ప్రారంభం



జనవరి 13 ఉదయం ఆటతో విడుదల !



క్రాఫ్ట్‌మెన్ కోర్సులు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారిచే జరుపబడు అగ్రికల్చరల్ యార్, హార్టికల్చర్ గ్రేడు పరీక్షలకు తెలుగులో 3 నెలలు శిక్షణ. ఈ కోర్సు పాస్ అయినవారు అగ్రికల్చరల్ డిపార్టుమెంటు లోగాను, హైస్కూలు నందు సంచాయితీ సబ్జెక్టులలోను, క్రాఫ్ట్ టీచర్స్ ఫిల్డ్‌మన్ గాను పనిచేసే వెలకు రు 150 నుండి 260 వరకు జీతము పొందవచ్చును. అర్హత 8వ తరగతి ప్యాసు, ఎస్. ఎస్. ఎల్. సి., పి. యు. సి., మెట్రిక్ ప్యాసు లేక ఫెయిలు అయిన విద్యార్థులే విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగము గ్యారంటీ పోస్టులు కలదు. పరీక్షలతో సమీక్షయు లేదు. అనంతపూర్, చిత్తూరు, కర్నూలు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం మొదలగు సెంటర్సులలో పరీక్షలకు హాజరుకావచ్చును. వివరములకు అప్లికేషనుకు రు 1—50 ఎం. ఓ. చేసి పొందవచ్చును.

ప్రిన్సిపాల్, M. వెంకటరమణ
టెక్నికల్ టీచర్సు ట్రైనింగ్ సెంటర్,
మెయిన్ రోడ్, రాజాలు, తూ. గో. జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగు

1972 ఫిబ్రవరి/మార్చినెలల్లో జరుపబడు టైపురైటింగ్, షార్టు హాండు మరియు యితర పరీక్షలు

నోటిఫికేషను

1972 జనవరి 27 వ తేదీ నుండి నడుపుటకు తాత్కాలికముగా ప్రతిపాదింపబడిన టైపురైటింగ్, షార్టుహాండ్ మరియు యితర పట్టణాల తాలూకు ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు ప్రస్తుతము 1972 ఫిబ్రవరి 21 వ తేదీ నుండి జరుపబడుటకై తీర్మానింపబడినవి. యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

పైన తెలుపబడిన ఒక్కొక్క సబ్జక్టు యొక్క పరీక్ష యేయే తేదీలలో నడుపబడేదో సరియైన వివరములను తెలుపునట్టి గ్రాంటు టైపు టేబిల్ త్వరలోనే ఆంధ్రప్రభుత్వ గెజిట్‌నందు ప్రకటింపబడగలదు.

డైరెక్టర్,
టెక్నికల్ ఎడ్యుకేషన్
హైదరాబాద్—ఎ.పి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

ప్రాంతీయ వీర్యసేకరణ కేంద్రము, రెడ్డిపల్లికు "ఐస్ ప్లాంట్" పన్నుయించేయుటకుగాను టైన్‌స్టాక్ ఆఫీసరు, ప్రాంతీయ వీర్యసేకరణ కేంద్రము, రెడ్డిపల్లి, అనంతపురంజిల్లావారిచే టెండర్లు కోరడమైనది.

1. టెండరు ఫారములు వలయువారు టెండరు ఫారములు మరియు ఇతర వివరములు తెలుసుకొనగోరువారు టైస్టాక్ ఆఫీసరువారికి రు 5—15 (ఐదు రూపాయలు పదహైదు పైసలు) చెల్లించి లేదా మణియార్డరుద్వారా పంపి పొందవచ్చును. టెండరు ఫారము మొత్తము రిఫండు చేయబడదు.

2. పై ఆఫీసరు నుండి తేది 26 జనవరి 1972 వరకు టెండరు ఫారములు మరియు కంట్రాక్టునకు సంబంధించిన షరతులు ఉచితముగా పొందవచ్చును. ఈ టెండరు ఫారములలో కూడా టెండరు ఫారములు భర్తీ చేయవలసిన నిధానము, చెల్లింపులకు యోగ్యమైన సొమ్ము, చూపవలసిన సెక్యూరిటీ వగైరా వివరములుగా గల పంపిల కాపీలు కూడా టెండరు ఫారములతో జారీ చేయబడును. టెండర్లు తేది 31 జనవరి 1972 ఉ. 10 గంటలకు తెరువబడును. అదేరోజున మరియు ఆపేయందు టెండరు ఫారములు తెరువబడుటను చూచుటకై టెండరర్లు స్వయముగా హాజరు కాగోరడమైనది.

(సం) కె. రామారావు,
టైస్టాక్ ఆఫీసర్,
ప్రాంతీయ వీర్యసేకరణ కేంద్రము, రెడ్డిపల్లి.

ఏజెంటు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్ర వారపత్రిక, మరియు భారతి అను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ద్వారపూడి	తూర్పుగోదావరి
యానాం	"

మేనేజరు, ఆంధ్రపత్రిక

25 వ డ్రా

రాజస్థాన్ స్టేట్ లాటరీస్

కొబారీ డ్రా పరిశీలనలు
డ్రా తేది: 7—1—1972

1 వ బహుమతి రు. 4000/—
G 244865

రు. 500 చొప్పున పొందిన 9 నెంబర్లు
A 532999 B 170534 C 425256
D 246873 E 080238 F 325206
H 370387 J 060351 K 180397

ఇతర పరీక్షలకొరకు పై నెంబర్లు ఒక్కొక్కటి రు. 50 వంతున 90 కన్సోలేషన్ బహుమతులు

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ఏర్‌పోర్టు స్టేషన్, సూర్యలంక

కావట్ల (పి.ఓ.), గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్.

పై యూనిట్‌తాలూకు క్యాంపు పనులలో గల కుప్పు, చెత్త పాయిఖానా వగైరాలను తొలగించుటకై ఒక యేడాది కాలము కన్‌సర్వెన్సీ నిబ్బందిని మరియు యిందుకు సంబంధించి ఉపయోగించు ప్లాంటు & మెషినరీకి ఇండియా ప్రెసిడెంటు తరపున కమాండింగ్ ఆఫీసరు, ఏర్ ఫోర్సు స్టేషన్, సూర్యాలంక పి. ఒ., బాపట్ల, గుంటూరు జిల్లా, వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇన్‌కంటాక్సు చెల్లించే కంట్రాక్టర్లకు ప్రాధాన్యత చూపబడును. కంట్రాక్టుయొక్క ఎస్టిమేటు విలువ యేడాది ఒకటికి రు. 20,000/— పని స్వభావము యీక్రింద తెలుపబడియున్నది.

1. క్యాంపు ప్రాంతమునందు నిర్మయించి ఉంచబడియున్న ప్రాంతము నుండి, చెత్త, చెదారము మరియు మూత్రము ప్రాగుబోతి తీసి వేయుట.

2. మురుగునీరు ప్రాగుబోతి తీసివేయుట.

3. మురుగునీటిని మరియు చెత్తను పరిష్కరించుటకై తగిన యేర్పాటు చేయుట.

అయినాకాని, యీ కాంట్రాక్టులను కోరుచున్న అధికారిపై కంట్రాక్టు యొక్క యోగ్యతా విషయములు తాము కూడా యుండవలసిన అవసరం లేదు.

2. పై ఆఫీసరు నుండి తేది 26 జనవరి 1972 వరకు టెండరు ఫారములు మరియు కంట్రాక్టునకు సంబంధించిన షరతులు ఉచితముగా పొందవచ్చును. ఈ టెండరు ఫారములలో కూడా టెండరు ఫారములు భర్తీ చేయవలసిన నిధానము, చెల్లింపులకు యోగ్యమైన సొమ్ము, చూపవలసిన సెక్యూరిటీ వగైరా వివరములుగా గల పంపిల కాపీలు కూడా టెండరు ఫారములతో జారీ చేయబడును. టెండర్లు తేది 31 జనవరి 1972 ఉ. 10 గంటలకు తెరువబడును. అదేరోజున మరియు ఆపేయందు టెండరు ఫారములు తెరువబడుటను చూచుటకై టెండరర్లు స్వయముగా హాజరు కాగోరడమైనది.

జిల్లా కాంగ్రెసుల సమావేశాలు

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10 : 17 జిల్లాలలో కొత్తగా ఏర్పడిన జిల్లాకాంగ్రెస్ సంఘాలు ఈ నెల 15—16 తేదీలలో ఆయాజిల్లా కేంద్రాలలో సమావేశమై జిల్లాలో ఆయా నియోజక వర్గాలకు ఈ నెల 17వ తేదీ నాటికి అభ్యర్థులు కాగల వారి పేర్లజాబితాలను ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యాలయానికి పంపాలని ప్రదేశ్‌కాంగ్రెస్ కార్యాలయం నేడొక ప్రకటన చేసింది.

—:o:—

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10 : 17 జిల్లాల కాంగ్రెస్ తాత్కాలిక సంఘాల పేర్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నేడు ఢిల్లీవెళ్లేముందు గాంధీ భవన్‌లో ప్రకటించారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘసభ్యులు రేపు ఉదయం కలుసుకొనడానికి విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

—:o:—

తెలంగాణాలో స్వతంత్ర పార్టీ

ప్రత్యేకరాష్ట్ర వాదనపై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10 : స్వతంత్ర పార్టీ తెలంగాణా ప్రాంతంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ప్రత్యేక తెలంగాణా వాదంతో పోటీ చేస్తుంది.

స్వతంత్రపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు తెలంగాణా ప్రాంత స్వతంత్రపార్టీకి ఈ మేరకు అనుమతి యిచ్చినట్లు తెలంగాణా స్వతంత్రపార్టీ సమావేశకర్త శ్రీ ఎస్. వి. పంతులు నేడు తెలియజేశారు.

ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణా ప్రజాసమితితోను, ఇతర ప్రజాస్వామ్య పక్షాలతోను స్వతంత్ర పార్టీ పొత్తు పెట్టుకొనడానికి కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతించింది.

తెలంగాణాలో 15 శాసన సభ సీట్లకు స్వతంత్రపార్టీ పోటీ చేస్తుంది.

—:o:—

మైసూరు గవర్నరుగా శ్రీ సుఖాడియా

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10 : రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా మైసూరు గవర్నర్‌గా శ్రీ ధర్మవీరస్థానే నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన రాష్ట్రపతి అధికార ప్రకటన నేడు జరిగింది.

అస్సాం—నాగాలాండ్ గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ మణిపూర్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా వుంటారని నేడు అధికార ప్రకటన జరిగింది. ఈ రాష్ట్రాలు ఈ నెల 21 నుంచి అమలులోకి వస్తాయి.

—:o:—

ఒరిస్సా బంద్ : కటక్‌లో విఫలం

కటక్, జనవరి 10 : నేడుదేశవ్యాప్తంగా జరిగిన బంద్ జరగాలని కాంగ్రెస్, సి. ఎస్. పి, మితవాద కమ్యూనిస్టు పార్టీలు పిలుపు ఇచ్చినా, కటక్‌లో ఎవరూ పాటించలేదు. రిక్షాలు, మోటారు శకటాలు, యథాప్రకారం నడుస్తూనే వున్నాయి. దుకాణాల హోటళ్లు ఇతర వాణిజ్య సంస్థలుమామూలుగానే పని చేస్తున్నాయి.

విద్యాసంస్థలన్నింటిలోను హాజరు స్వల్పంగా వుంది కాని ప్రభుత్వ కార్యాలయాలలో హాజరు మామూలుగా వుంది. కొన్ని వాణిజ్య సంస్థలు మాత్రం కొంతవరకు మూతపడ్డాయి.

ఈ బంద్ నిర్వాహకులు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను మినహాయింపు చేశారు.

బస్సుస్టాండ్‌వద్ద పికెటింగ్ చేసినందుకు అరెస్టు చేసిన పదిమందిలో ముగ్గురు కాంగ్రెస్ శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ్ కార్యకర్తలు వున్నారు.

—:o:—

హర్యానా స్కూళ్లలో తెలుగు బోధన

చండీగఢ్, జనవరి 10 : హిందీ భాషా ప్రాంతమైన హర్యానాలోని 32 స్కూళ్లలో మూడవభాషగా తెలుగు ప్రవేశపెట్టబడింది. జాతీయ సమైక్యతను పరిఢవిల్ల చేయడానికి ఈ చర్య గైకొనబడింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ బి. ఎస్. చక్రవర్తి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రసంగిస్తూ, రాయన్న సంవత్సరాలలో మరికొన్నిస్కూళ్లలో మూడవ భాషగా తెలుగు ప్రవేశపెట్టబడుతుందని తెలియజేశారు.

మద్రాసు, జనవరి 10 : తమిళనాడు శాసన సభ జనవరి 22వ తేదీ ఉదయం నుంచి ప్రారంభమై వారం రోజులు జరుగుతుందని నేడు అధి ప్రకటన జరిగింది.

షేక్ ముజీబ్ ఢాకా రాక : ఆనంద పారవశ్యంతో ప్రజలఅపూర్వస్వాగతం

ఢాకా, జనవరి 10:

వంగబంధు షేక్ ముజిబుల్ రెహమాన్ బ్రిటిష్ రాయల్ వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడకు వచ్చినప్పుడు, బంగ్లాదేశ్ చరిత్రలో కనీవినీ ఎరుగనంతటి జనసమూహం ఆనంద పారవశ్యంతో అఖండమైన స్వాగతం ఇచ్చారు.

ఆనందంతో ఉద్వేగ భరితులయిన జనం తేజగావ్ విమానాశ్రయం రన్‌వే మీద గుమికూడడంతో విమానం దిగడం కొద్ది నిమిషాలు ఆలస్యమయింది. రన్‌వే మీద జనాన్ని ఖాళీ చేయించిన తర్వాత విమానం దిగింది.

చెరసాలనుంచి విడుదల అయిన తర్వాత మొదటిసారిగా జన్మభూమిపై ముజీబ్ కాలు పెట్టగానే 31 శతఘ్నులను గౌరవ సూచకంగా పేల్చారు. షేక్ విమానంలో నుంచి బయటకు రాగానే "బంగ బంధుకు జై" అనే నినాదాలు నలు దిశలా మారు మ్రోగాయి.

జన సమూహాలు పోలీసుల వలయాన్ని భేదించుకొని విమానం దగ్గరకు పోబోయారు. వారిని అదుపులో పెట్టడం పోలీసులకు చాలా కష్టమయింది.

షేకును ఆయన అనుచరులు ఘనంగా పుష్పమాలాలంకృతుని చేశారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు సయ్యద్ నజ్రుల్ ఇస్లామ్, ప్రధాన మంత్రి శ్రీ తాజుద్దీన్ అహ్మద్, ఆయన మంత్రివర్గ సభ్యులు ఇతర ప్రముఖులు తమ జాతీయ మహావీరునికి అభివాదాలు తెలుపడానికి విమానాశ్రయానికి వచ్చారు. ముజీబ్ తండ్రి ముజీబ్ కుటుంబంలోని ఇతర సభ్యులు కూడా విమానాశ్రయానికి వచ్చారు. బ్రిటన్, అమెరికా, రష్యా, పోలాండ్, నేపాల్ యుగోస్లావియా జపాన్, చెకోస్లావాకియా తదితర దేశాల దౌత్య ప్రతినిధులు కూడా వచ్చి షేక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. కె. రాయ్ భారత ప్రభుత్వం తరపున షేక్‌కు స్వాగతం పలికారు.

విమానాశ్రయంలో విమానం ఆగి షేక్ విమానాంద్వారం వద్ద కానరాగానే, అక్కడ చేరిన ప్రజలు ఆవేశోద్రేకాలతో చేసిన జై బంగబంధు, జై బంగ్లాదేశ్" నినాదాలతో దిక్కులు పిక్కటిల్లినవి. బంగబంధు చూసిన ఆనందంతో వేలాదిమంది ప్రజానీకంపృత్యువు చేయగా, మరికొందరి కండ్లు ఆనందబాష్పాలతో నిండిపోయాయి.

1971 మార్చి 25 రాత్రి అంధకారంలో షేక్ అరెస్టు జరగగా, నేడు ఆయన యిక్కడకు వచ్చినప్పుడు ఢాకా నగరం నిన్న సూర్యభగవానుడు తన కాంతి పుంజాలతో మించి తేల్చాడు.

ప్రజలు షేక్‌పై పూలరేకులు చల్లారు. సమధికోత్సాహంతో హర్షధ్వానాలు చేస్తున్న ప్రజాసంద్రాన్ని చూసి షేక్ చిరునవ్వుతో చేతులు వూపారు. అయితే బహుశా విముక్తి పోరాటంలో అసువులర్పించిన వేలాది మందిని గురించి ఆలోచనవచ్చి కాబోలు అప్పుడప్పుడు ఆయనముఖం గంభీరంగా మారిపోయేది.

ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఫైబర్ యానాలో షేక్‌తమ బంధువులను, సహచరులను, మిత్రులను కౌగలించుకుంటూ, కరచాలనం చేస్తూ వుండగా 21 శతఘ్నులు పేల్చి బంగబంధుకు వందన సమర్పణచేయడం జరిగింది. దేశానికి బంగ్లాదేశ్ అని గత ఏప్రిల్ 17 నే పేరు పెట్టినప్పటికీ స్వతంత్ర బంగ్లాదేశ్‌లో షేక్‌పాదం మోపడం యిదే ప్రథమం.

స్వాగత మర్యాదలు పూర్తి కానానే ఆయన అలంకృతమైన ట్రక్‌లో విమానాశ్రయం నుంచి చారిత్రాత్మకమైన రామనారేస్‌కోర్సు మైదానానికి వెళ్ళారు. ఆయన అక్కడ తమ ప్రజలనుద్దేశించి తొలిసారిగా ప్రసంగిస్తారు.

విమానాశ్రయం నుంచి మైదానంవరకు గల నాలుగు మైళ్ళ మార్గం పొడవునా ప్రజలు సముద్రదృశంగా కనిపించారు.

"జై బంగబంధు, జై బంగ్లాదేశ్, జైహింద్ జై ఇందిరా" అని నిర్విరామంగా నినాదాలు చేస్తూ లోనుకుమన్నున్న ప్రజా సమూహాల మధ్యనుంచి షేక్‌ఉన్నట్రక్కు, వెనుకనున్న కార్లు తప్పుకుంటూ వెళ్ళవలసి వచ్చింది.

మార్గమంతటా ప్రజలు ఆయనసుచూసి దిక్కులు పిక్కటిల్లేట్లు హర్షధ్వానాలు చేశారు. ఈ నాలుగు మైళ్ళ ప్రయాణానికి రెండున్నర గంటలు పట్టింది.

మైదానానికి రాగానే ఆయన పదవరూపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన వేదికపై తమ స్థానంలో ఆసీనులయ్యారు. 1970లో అఖండ విజయం సాధించిన అవామీ పార్టీ అవామీలీగ్ ఎన్నికల గుర్తు నడవ.

వేదికనధ్యంలో ఎరుపు, తెలుపు, నీలం తెరపై బంగబంధు నిలువెత్తు చిత్రాలు మూడు ప్రేలాడదీయబడ్డాయి.

రాష్ట్రపతి భవన్‌లో ముజిబుర్

న్యూఢిల్లీ, జనవరి 10 : షేక్‌ముజిబుర్ రహ్మాన్ విమానాశ్రయం నుంచి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో కలిసి కారులో రాష్ట్రపతిభవన్‌కు వచ్చినప్పుడు దారిలో అసంఖ్యాకులైన ప్రజలు ఘనస్వాగతం ఇచ్చారు.

రాష్ట్రపతిభవన్ వద్ద రాష్ట్రపతి గిరి శ్రీ రహ్మాన్‌కు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి అంగరక్షక దళం రహ్మానుకు గౌరవవందనం సమర్పించింది. షేక్ ముజిబుర్‌రహమాన్ రాష్ట్రపతి భవన్ లోపల రాష్ట్రపతి శ్రీ గిరితో సంభాషణలు జరుపుతున్నప్పుడు వేలాదిమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు బయట చేరి ఉన్నారు. ముజిబ్ జిందాబాద్ అన్న నినాదాలు మిన్నుముట్టినవి.

ఆయన ఇక్కడ నిర్వహించవలసిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. విమానాశ్రయం వద్ద లాంచనాలు పూర్తి అయిన తరువాత బహిరంగసభ, తర్వాత ప్రధానితో 40 నిముషాల సేపు చర్చలు, రాష్ట్రపతి భవన్‌లో అల్పాహారం—అన్నికార్యక్రమాలలోను ముజిబ్ ఉత్సాహంగా ఉన్నారు.

ఆయన ఎక్కడకు వెడితే అక్కడ ఢిల్లీ పౌరులు రోజాపువ్వులు వెదజల్లారు, జైబంగ్లా, జైహింద్ అని, షేక్ ముజిబుర్‌రెహ్మాన్ జిందాబాద్ అని సంతోషాతిరేకంతో నినాదాలు చేస్తూ ఆయనపట్ల అవ్యాజానురాగాన్ని వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధి మానవాళికే నాయకురాలని విమానాశ్రయం వద్ద ముజిబ్ ప్రశంసిస్తూ, జై ఇందిరాగాంధి అని బహిరంగ సభలో ఎలుగెత్తి నినాదం చేశారు. శ్రీమతి గాంధి ప్రతిపోట బంగ్లా బంధు పట్ల దృష్టిని మళ్లింపచేస్తూ వచ్చారు. రాష్ట్రపతిభవన్‌లో ఆమె స్వయంగా అక్కడ చేచి ఉన్న విశేష ఖరుల వద్దకు రహ్మాన్‌ను తీసుకువెళ్లారు.

9 మాసాల బంగ్లాదేశ్ యాత్రను తమన్ను నులివెచ్చగుకు దాన్యంనుంచి స్వేచ్ఛకు, నిరాశ నుంచిఆశాజ్యోతికిరజిపించడానికిప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన అత్యంతక్రమంతో నిర్విరామంగా కృషి చేసిన భారతప్రజలు, ప్రభుత్వాన్ని కలుసుకునేందుకుగాను తాను దాదా కంటే ముందు ఢిల్లీ వచ్చారని రహ్మాన్ విమానాశ్రయములో తనకు జరిగిన అఖండ స్వాగతానికి కృతజ్ఞతలు తెలుపుతూ పేర్కొన్నారు. బహిరంగసభలో తన విడుదలకు కృషి చేసిన ప్రధానిని, భారత ప్రజలను ఆయన అభినందించారు.

భారత ఆశ్రయం నుంచి ఇప్పుడు స్వదేశానికి తిరిగివస్తున్న తమ ప్రజలకు పునరావాసం కల్పించడం అనుకులంలోను కలిగిస్తున్న మొదటి విషయమని, ఎక్కువ రోజులలో తాను పశ్చిమబెంగాలులోని కొన్ని శరణార్థుల శిబిరాలను సందర్శించగలనని ఆయన అన్నారు.

హైదరాబాద్, జనవరి 10 : తెలంగాణా ప్రాంతంలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయక కార్యక్రమాల పరిశీలక సంఘం ఈ నెల 17 ఉదయం 11 గం.లకు ఇక్కడ శాసన సభ భవనాల కమిటీ రూములో సమావేశం అవుతుంది.

ప్రధాని, రాష్ట్రపతి వీడ్కోలు

న్యూఢిల్లీ, జనవరి 10 : బంగ్లాదేశ్ అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రహమాన్ ఇక్కడి రెండున్నర గంటల సేపు ఆగిన అనంతరము నేటి ఉదయం 10.40 గంటలకు ఢాకా బయలుదేరి వెళ్లారు.

లండన్ నుంచి తమను తీసుకువచ్చిన రాయల్ ఎయిర్‌ఫోర్స్ వారిచే నిర్మాణంచేయబడిన ఇక్కడి పాలెం వద్ద వారు వెళ్లారు. ఢాకా విమానాశ్రయంలో 56000 అడుగుల రన్‌వేపై ఆ విమానాన్ని తాకిన బంగబంధు ఆ విమానం కిందకు దిగి తమ పాదాలు నేలమీద

బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరినప్పుడే భారత సైనిక దళాల ఉపసంహరణ

ఢిల్లీలో సంయుక్త ప్రకటన: ఉభయదేశాల ప్రయోజనాల ప్రతిపదికపై సంబంధాల పెరుగుదలకు కృషి

న్యూఢిల్లీ, జనవరి 10: బంగ్లాదేశ్ ప్రజా జనరిపబ్లిక్ ప్రభుత్వం కోరినప్పుడు బంగ్లాదేశ్‌లో వున్న భారత సైనిక దళాలను ఉపసంహరించడం జరుగుతుందని భారత్, బంగ్లాదేశ్‌లు నిన్ననొక సంయుక్త ప్రకటనలో తెలియజేశాయి.

బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్ సమద్ ఢిల్లీలో పలుగురోజులపాటు చర్చలు జరిపిన అనంతరం పై సంయుక్త ప్రకటన వెలువడింది.

భారత్, బంగ్లాదేశ్‌లు పరస్పరం సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతల ప్రాతిపదికపై గౌరవప్రదమైన సంబంధాలు కలిగి వుండాలని, ఒకరి వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోరాదని, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికపై సంబంధాలు పెంపొందించుకొనాలని ఇరుదేశాల ప్రభుత్వాలు అంగీకరించాయి.

భారత్ వచ్చిన బంగ్లాశరణార్థులు స్వదేశానికి తిరిగి రావడానికి, వారికి పునరావాస సౌకర్యాలు కలిగించడానికి సంబంధించిన సమస్యలకు విశేషప్రాధాన్యమిచ్చి తాము ఢిల్లీలో చర్చలు జరిపామని సమద్ తెలియజేశారు.

ఈ విషయంలో పూర్తి సహకారం అందజేయగలమని బంగ్లాదేశ్‌కు భారత్ హామీ యిచ్చింది.

రాజ్యరాజ్యసమితిలోను, దానికి సంబంధించిన వివిధ సంఘాలలోను బంగ్లాదేశ్‌కు సభ్యత్వం లభించేటట్లు కృషి చేయగలమని కూడా భారత్ హామీ యిచ్చింది.

సమితిలో తమ దేశానికి సభ్యత్వం లేకపోయిన సమితి ప్రణాళికా సూత్రాలను, అంతర్జాతీయ ఒడంబడికలను గౌరవించి పాటించవలసిందని శ్రీ సమద్ స్పష్టం చేశారు.

ఈ ప్రాంతంలో సుస్థిరత, శాంతి అభ్యుదయం సాధనకు నిర్విరామంగా కృషి చేయగలమని భారత్, బంగ్లాదేశ్‌లు స్పష్టంగా ప్రకటించాయి.

బంగబంధు షేక్‌ముజిబుర్‌రెహమాన్ విడుదల వార్త వినగానే భారత్, బంగ్లాదేశ్‌లు సంతోషం ప్రకటించినవని ఈ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సర్వస్వతంత్ర బంగ్లాదేశ్‌ను ప్రపంచ దేశాలన్నీ త్వరలో గుర్తించవలసన్న ఆశాభావాన్ని ఉభయదేశాలు వ్యక్తీకరించాయి.

భారత ఉపఖండంలో శాస్త్రజ్ఞులను గుర్తించని వారు చరిత్ర చెబుతుకు త్రిప్పడానికి ప్రయత్నిస్తే విఫలం కావడం తప్పదని రెండు దేశాలు హెచ్చరించాయి.

బంగ్లాదేశ్‌లో సుస్థిర పరిస్థితులు అతి శీఘ్రంగా నెలకొనేటట్లు కృషి చేయడంకు బంగ్లాదేశ్ ప్రభుత్వానికి భారత్ అభినందించింది.

సమితిలో ఈ నూతన దేశం త్వరలోనే తన న్యాయమైన స్థానాన్ని పొందగలదన్న ఆశాభావం వ్యక్తం చేసింది.

పాకిస్తాన్‌లో వున్న బంగ్లాదేశ్ ప్రజల పట్ల బంగ్లా ప్రతినిధివర్గం అందోళన ప్రకటించింది. వారు స్వదేశానికి మరణిస్తారుగా తిరిగి వచ్చేందుకు కృషి చేయాలని ఉభయ దేశాలు అంగీకరించాయి.

శ్రీ సమద్ భారత్ పర్యటన ఉభయదేశాల సంబంధాలలో ముఖ్యమైన ఘట్టమని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి గాంధికి సమద్ ఆహ్వానం

బంగ్లాదేశ్ రాజసింధిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, విదేశాంగమంత్రి శ్రీ స్వరన్ సింగ్‌ను శ్రీ సమద్ ఆహ్వానించారు. శ్రీమతి గాంధి, శ్రీ సింగ్ ఈ ఆహ్వానాలను అంగీకరించారు.

అహ్మదాబాద్ నగర ప్రాంతంలో కర్ఫ్యూ

అహ్మదాబాద్, జనవరి 10: గారి పట్టాలను ఎగురవేసి రెండు వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు ఇక్కడ కాల్పులు జరిపిన అనంతరం నేటి మధ్యాహ్నం నుంచి పట్టణంలోని దాదాపు ప్రాంతంలో కర్ఫ్యూను విధించారు అయితే ఈ కర్ఫ్యూ ఎంతకాలం అమలులో ఉంటుందో పేర్కొనలేదు.

రాళ్లు విసురుకుంటున్న రెండు వర్గాలను చెదరగొట్టడానికి మొదట పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. కాని ఫలితం లేకపోయింది. అంత పోలీసులు భవనాల ఇంటి కప్పులపైకి వెళ్లి, తొమ్మిది రవుండ్లు కాల్పులు జరిపారు ఇందువల్ల ఐదుగురు గాయపడ్డారు.

గుండాలు రాళ్లు విసరగా ఇద్దరు పోలీసు అధికారులు గాయపడ్డారు. సంఘటన తర్వాత వలుపురివి నిర్బంధంలోనికి తీసుకున్నారు.

గుడివాడ ప్రాంతంలో 8 కొత్త బస్సురూట్లు

కంచికచెర్లకు రెండు రూట్లు మంజూరు

బందరు, జనవరి 10: కృష్ణాజిల్లా రోడ్డు ట్రాఫిక్ అధికారుల సమావేశం మొన్న బుధవారంనాడు, గురువారంనాడు ఇక్కడ కలెక్టర్ కార్యాలయంలో జరిగింది.

గుడివాడను, దాని ఇరుగు పొరుగు గ్రామాలను కలుపుతూ కొత్తగా ఎనిమిది బస్సు రూట్లను, కంచికచర్ల ప్రాంతంలో రెండు బస్సు రూట్లను ఈ సమావేశంలో మంజూరు చేశారు సమావేశానికు జిల్లా కలెక్టర్ శ్రీ సి. శ్రీనివాసశాస్త్రి అధ్యక్షత వహించారు.

(స్వ.వి.)

ఇండోనీసియా విమానం కూలి 14 మంది మృతి

జకార్తా, జనవరి 10: ఇండోనీసియా వైమానిక దళానికి చెందిన ఒక డకోటా విమానం శుక్రవారం జావాలోని జంగ్‌రంగ్ అడవిలో కూలిపోయినందున 14 మంది మరణించారు విమానంలో మొత్తం 21 మంది ఉన్నారు ఈ విమానం రాత్రి వేళ విన్యాస ప్రదర్శనగా నిన్నరాత్రి వెళ్ళింది.

బంగ్లాదేశ్ గుర్తింపుకై ఎలాంటి షరతులను ఆమోదించేది లేదు

విదేశాంగమంత్రి సమద్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10: బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి ఏ దేశం ఎలాంటి షరతులను విధించినా అందుకు తాము అంగీకరించమని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుస్ సమద్ నిన్నఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ స్పష్టంగా ప్రకటించారు.

బంగ్లాదేశ్ నుంచి భారత సైన్యాలు వైదొలగాలన్న షరతుపై ఏ దేశమైనా గుర్తిస్తామని మాచించిందా అని ప్రశ్నించగా, తాము అలాంటి షరతును ఎంతమాత్రం అంగీకరించమని, అలాంటి షరతును ఏ దేశమూ విధించలేదని శ్రీ సమద్ చెప్పారు. ఉమ్మడి శత్రువుపై పోరాడడానికి తమ ముక్తివాహినికి సహాయంగా బంగ్లా ప్రభుత్వ అభ్యర్థనపై భారత సైన్యాలు వచ్చాయన్నారు.

భారత సైన్యాల ఉపసంహరణకు విడివిడా ఒక పథకాన్ని రూపొందించారా అని ఒక విలేఖరి అడుగగా, వీలైనంత త్వరలో సైన్యాలను ఉపసంహరించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవలే చెప్పిన జవాబును శ్రీ సమద్ పేర్కొన్నారు.

తమ దేశం తన మిత్రులను ఎన్నుకొని, యోయాన్ని అంగీకరించే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించగలదని కూడా శ్రీ సమద్ చెప్పారు అంతర్జాతీయ పరిస్థితి భావి పరిణామాలపై ఇది ఆధారపడి ఉంటుందన్నారు.

సహాయం ఇచ్చే దేశాల ముఖ్యంగా అమెరికా- వల్ల బంగ్లాదేశ్ ఎలాంటి వైఖరిని అవలంబిస్తుంది సహాయం ఇచ్చే ముందు ఆ దేశాల వైఖరిని మార్చుకోవాలని కోరతారా అని ఒక విలేఖరి ప్రశ్నించాడు. శ్రీ సమద్ జవాబిస్తూ నిముక్తి పోరాటం సమయంలో తమ మిత్రులు ఎవరో, శత్రువు ఎవరో, తమకు తెలుసున్నారు. అయితే దీని అర్థం భవిష్యత్తులో బంగ్లాదేశ్‌కు ఇతర మిత్రులు ఎవరూ ఉండరని కాదనీ దీనిని కొన్ని విషయాలను బట్టి నిర్ణయించడం జరుగుతుందనీ ఆయన అన్నారు. అన్నారు. భవిష్యత్తులో తమతో స్నేహితులా ఉండాలనుకొనేవారిని మిత్రులుగా తాము అంగీకరిస్తామన్నారు. ఒక మిత్రుడు ఎవరైనా ఒక గ్లాసులో మంచి నీళ్ల యిస్తే, ఎలాంటి సంకోచం లేకుండా తీసుకుంటాం కాని నిస్వలివరకు శత్రువుగా ఉన్న వారుగాని, మన శత్రువుకు మిత్రులుగా ఉన్నవారుగాని మంచినీరు యిస్తే దాని చేరుగా తీసికొనడానికి సంకోచిస్తాం. నీటిలో విషం కలిపితేనూ అని అనుమానిస్తాం. దానిలో విషం లేకపోవచ్చు కాని ఆ విధంగా అనుమానపడడం సహజమే కదా అన్నారు.

అయితే సహాయం పొందే విషయంలో తాము యాచకులుగా కాక, ఎన్నికదారులుగానే ఉండగలమని ఆయన స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి చాలా దేశాలు ముందుకు రాగలవని శ్రీ సమద్ అన్నారు. కాని ఆ దేశాల పేర్లను చెప్పడానికి ఆయన నిరాకరించారు.

బంగ్లాదేశ్‌లో ఎన్నికైన ప్రతినిధుల అధికారం నెలకొల్పబడినందున నిర్వహ ప్రభుత్వం ఇప్పుడయినా తన విధానాన్ని సవరించుకొంటుందా అనీ, యుద్ధార్థాన్ని అమెరికా అంగీకరిస్తుందా అనీ, అమెరికా ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందా అనీ డాకాలోని అమెరికా కాన్సుల్ జనరల్ శ్రీ స్పీవర్‌ను తాము అడిగామనీ, అయితే ఇంతవరకు అమెరికా నుంచి తమకు ఎలాంటి సమాధానము రాలేదనీ శ్రీ సమద్ చెప్పారు.

ఢిల్లీలో ముజిబుర్ కార్యక్రమాలు రేడియో ప్రసారం

న్యూఢిల్లీ, జనవరి 10: బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ నేటి ఉదయం ఏడు గంటల 55 నిముషాలకు పాలం విమానాశ్రయంలో దిగుతారు. ఈ సందర్భంలో జరిగే స్వాగత కార్యక్రమాలు, వాయుకుల ప్రసంగాలు ఆకాశవాణి అప్పటికప్పుడే ప్రసారం చేస్తుంది.

బహిరంగ సభలో ముజిబుర్ ప్రసంగం కూడా రేడియోలో ప్రసారం చేయబడుతుంది. అన్ని ప్రాంతీయ రేడియో కేంద్రాలు దీనిని రిలే చేస్తాయి.

విదేశాల దౌత్య ప్రతినిధులకు బంగ్లా ప్రభుత్వం ఆహ్వానం

ముజిబ్‌కు స్వాగతం సందర్భంగా

ఢాకా, జనవరి 10: నేడు ఇక్కడికి షేక్ ముజిబుర్ రహ్మాన్ వచ్చినప్పుడు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం ఇవ్వడానికి రావలసినదిగా ఢాకాలోని అన్ని విదేశాల దౌత్య ప్రతినిధులను బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆహ్వానించింది.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమాన్ని సమితిలోను, బయట కూడా చైనా వ్యతిరేకించిన విషయం ఇక్కడ అందరికీ తెలుసు.

బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ తాజుద్దీన్ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, తమకు ఎవరితోనూ విరోధం లేదనీ, అయితే అమెరికానికి అడుకున్న మిత్రులకు, తమను వ్యతిరేకించిన వారికి ఇక ముందు తాము విభేదం చూపడం లేదని దీని అర్థం కాదనీ అన్నారు.

ఉరి నుంచి షేక్‌ను కాపాడిన జైలర్ మిత్రుడు

లండన్, జనవరి 10: షేక్ ముజిబుర్‌రహ్మాన్ పట్ల స్నేహభావంగల ఒక జైలర్ కారణంగా షేక్‌కు మియాన్ వాలిజైలులో ఉరి తప్పిపోయింది. ఆయన తిరిగి తమ దేశాన్ని చూడగలుగుతున్నారు.

సండేటైమ్స్ పత్రిక ఇస్లామాబాద్ విలేఖరి ఆందోని మాస్కరెన్‌హాస్‌కు ఆ జైలర్ యిచ్చిన యింటర్వ్యూను యీ పత్రిక ప్రచురించింది. ఈ జైలులో బంగ్లాదేశ్ అధ్యక్షునికి సమాధికోసం గోతిని కూడా సిద్ధం చేసి ఉంచినట్లు జైలరు చెప్పాడు.

యుద్ధాన్ని ప్రారంభించిన మరునాడు—డిశంబర్ 4న యీ క్రింది సంఘటన జరిగి నట్లు కనిపిస్తుంది. షేక్‌ముజిబుర్‌రహ్మాన్‌ను ఉరితీయాలన్న తీర్పును షేక్‌ను విచారించిన త్రిసభ్య ట్రిబ్యునల్ నేత పితతేదీతో జనరల్ యాహ్యాఖాన్ 4వ తేదీన వ్రాయించాడు. కాని డాకాలో పాకిస్తాన్ సైనికులు లొంగిపోయిన డిశంబర్ 15వ తేదీవరకు—ఈ తీర్పు అమలు చేయలేదు. తన, సైన్యం ఇక లొంగిపోతుందనగా, షేక్‌ను ఉరితీయాలన్న తీర్పును అమలు చేయాలని యాహ్యాఖాన్ నిశ్చయించాడు.

ఇందుకోసం మియాన్‌వాలిజైలుకు ఒక సైనిక బృందాన్ని పంపాడు. షేక్ ముజిబ్ ఉన్న గదికి ఆనుకుని వున్నగదిలో వారు ఒక గోయిని త్రవ్వారు. విమానదాడి జరిగితే రక్షణ కోసం యీ ఏర్పాటు జరిగినట్లు వారు ముజిబ్‌కు చెప్పారు. కాని ఆయన పరిస్థితిని గ్రహించి, మరణానికితయారయ్యారు.

అయితే జైలరు మరో విధంగా తలచింది. ఆయన బ్రతికి, తన జాతికి నాయకత్వం వహించవలసి వుంది.

షేక్ కోసం గోయిత్రవ్వి సిద్ధంగా ఉంచిన పరిస్థితిలో జరుగబోయేది ఏమిటో జైలర్ వూహించారు. జైలర్‌కు ముజిబ్‌పై సానుభూతి కలిగింది. యాహ్యాఖాన్ పతనం తప్పదని గ్రహించినవ జైలరు శ్రీముజిబుర్‌ను తన క్వార్టర్స్‌లోనికి తీసికొని పోయి, రెండు రోజులు రహస్యంగా ఉంచాడు.

ఢాకా లొంగు బాటుకు, యాహ్యాఖాన్ పదవీ విరమణకు మధ్య గల వ్యవధిలో పశ్చిమపాకిస్తాన్‌లో విస్తృతంగల గల గలభ, కలవరపాటు ఆ జైలరుకు సహాయ పడ్డాయి.

ఈ వివరాలన్నీ తెలియక పోయినా, భుట్టోకు అధికారాన్ని అప్పగించే ముందు ముజిబ్‌ను యాహ్యాఖాన్ ఉరితీస్తాడని పశ్చిమ పాకిస్తాన్‌లోని ప్రజలు భావించారు.

తన ప్రతిష్ఠను పెంచుకొనడానికి సహాయపడగలదన్న భావంతో భుట్టో లుంచిన ప్రోత్సాహంతో యీ కథ బాగా వ్యాప్తి చెంది ఉండవచ్చునని యీ విలేఖరి పేర్కొన్నాడు. అధికారం నుంచి వైదొలగే ముందు భుట్టోకు అనుకూలమైన చర్య చేయడానికి ముజిబుర్ ఉరితీతకు యాహ్యాఖాన్ సంసిద్ధత చూపారనీ, ఆ పని చేయ వద్దనీ, ఇప్పటికే కావలసినంత కీడు చేశారనీ యాహ్యాఖాన్‌తో భుట్టో చెప్పినట్టు వార్తలు వచ్చాయని యీ పత్రిక పేర్కొంది.

బంగ్లాదేశ్ మేధావుల హత్యలో సి.ఐ.ఎ పాత్ర

—'ప్రావ్దా' వెల్లడి

మాస్కో, జనవరి 10: బంగ్లాదేశ్‌లో, పాకిస్తానీ దళాలు లొంగి పోవడానికి ముందు హత్య చేయడానికి ఉద్దేశించబడిన బంగ్లా మేధావుల జాబితాను తయారు చేయడంలో అమెరికా గూఢచారి సంస్థ (సి. ఐ. ఏ) పాత్ర కలదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిన్న వెల్లడించింది.

నగర తిరుగుబాటుదారులను ప్రోత్సహించడంలో కూడా సి. ఐ. ఏ. కు పాత్ర కలదని ఈ పత్రిక తెలిపింది.

నగాలాండ్‌లోని మారుమూల ప్రాంతాలలోని తిరుగుబాటుదారులకు అమెరికన్ ఆయుధాలను, ఇతర సరఫరాలను విమానాల ద్వారా అందజేసినట్లు ఢాకాలోని ప్రావ్దా విలేఖరి తెలియజేశారు.

తిరుగుబాటుదారులు 1966లో చైనాకు వెళ్ళి సైనిక శిక్షణ పొందారని, చైనాకు వెళ్ళడానికి ముందు వీరు పాక్ సైన్యాధికారుల నుంచి ఆయుధాలు పొందేందుకు తూర్పు బెంగాల్‌కు వెళ్ళారని, చైనాలో శిక్షణ అనంతరం భారతదేశానికి ప్రవేశించారు కాని ప్రజల సమర్థత జేసందుకు అడవుల ద్వారా తూర్పు బెంగాల్‌లోకి వెళ్ళారని ఈ విలేఖరి పేర్కొన్నారు

బంగ్లాదేశ్‌లో క్రింద్రి నెల నలుగురు నాగవిద్రోహ నాయకులను భారత సైన్యం పట్టుకున్న సమయాన్ని ఈ పత్రిక నిన్న ప్రధమంగా ప్రకటించింది.

ఢాకాలోని పాకిస్తాన్ సైనిక డివ్యూటీ కమాండర్ ఫర్మానాలీ గృహంలో దొరికిన రహస్య పత్రాల వల్ల, హత్యకు ఉద్దేశించబడిన బంగ్లా మేధావుల జాబితా తయారీలో సి ఐ.ఎ.కు పాత్ర కలదని ధ్రువపడిందని ప్రావ్దా విలేఖరి పేర్కొన్నారు.

ఒక రహస్య పత్రంలో సి. ఐ. ఏ.ఏజంటు చైట్, ఫ్రిటక్ పేర్లను పేర్కొన్నారని, ఆ తర్వాత వీరు బ్యాంకాక్‌కు వెళ్ళిపోయారని ఈ పత్రిక తెలిపింది.

సిజమైన షేక్ జోస్యం

న్యూఢిల్లీ, జనవరి 10: పాకిస్తాన్ దమనకాండకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంలో బంగ్లాదేశ్ ప్రజలు విజయం సాధించడం తథ్యమని షేక్ ముజిబుర్‌రహమాన్ చెప్పిన జోస్యం ఎంత సరయినదో తెలిపే గ్రంథం ఒకటి నిన్న ఇక్కడ విడుదలయింది.

1970 అక్టోబరు 28 నుంచి 1971 మార్చి 26 వరకు గల కీలక సమయంలో బంగబంధు చేసిన 32 ప్రసంగాలు, ప్రకటనలు ఈ గ్రంథంలో ఉన్నాయి. మేముందు మజుందార్ సంకలించిన ఈ గ్రంథం పేరు బంగ్లాదేశ్, నా బంగ్లాదేశ్ ఇందులో సంకలన కర్త నోట్స్ కూడా ఉన్నాయి.

బెంగాలీలో ఇచ్చిన తమ సందేశంలో షేక్ ఇలా అన్నారు: బంగ్లాదేశ్‌లోని ఏడు కోట్ల ప్రజల సంపూర్ణ విముక్తి కోసం మన పోరాటం సాగుతున్నది. మన హక్కులు సాధించబడేవరకు ఈ పోరాటం కొనసాగుతుంది. తుపాకి తూటాలు, తుపాకులు, బాయొనెట్‌లకు సమైక్యంగా ఉన్న బంగ్లాదేశ్ ప్రజలు ఇక బెదరిపోరు.

మన లక్ష్యసాధనకు ఎలాంటి త్యాగం చేయడానికి అయినా మనం సిద్ధంగా ఉండాలి. ప్రతి గృహం ఒక కోటగా మారాలి. మన కోరిక న్యాయసమ్మతమైనది. అందు వల్ల మనం గెలవడం తథ్యం. జై బంగ్లా.

ఏప్రిల్ 10వ ఈనాటి నుంచి బంగ్లాదేశ్ సర్వభౌమాధికార స్వతంత్ర ప్రజా రిపబ్లిక్‌గా ఏర్పడుతున్నదని షేక్ ముజిబుర్‌రహమాన్ చేసిన ప్రకటన కూడా ఈ గ్రంథంలోఉన్నది.

గత సంవత్సరం మార్చి రెండు తేదీన చేసిన ప్రసంగంలో షేక్ ఈ విధంగా పేర్కొన్నారు: గడచిన 23 సంవత్సరాలుగా బంగ్లాదేశ్ ప్రజలు మరణాన్ని అనుభవించారు. ఈ 23 సంవత్సరాల చరిత్ర రక్తపాతంలో, అణచివేతకు గురి అయిన ప్రజల వేదనలో నిండిఉంది. అప్పటిపాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ పెషావర్‌లో పత్రికావేదిక ఆనాటిలేగ్ నాయకుడు షేక్ ముజిబుర్ మాటలుగాక మైనారిటీ పక్షం నాయకుడయిన శ్రీ భుట్టో మాటాలు నన్నారని, పశ్చిమ పాకిస్తాన్‌కు చెందిన వారెవరైనా షేక్ ఆధ్వర్యంలో చేరడానికి ప్రయత్నిస్తే వారిని పాతం చేస్తామని షేక్‌తో సమావేశంలో శ్రీ భుట్టో చేసిన హెచ్చరికలుగురించి కూడా ఆ ప్రసంగంలో ప్రస్తావించబడింది.

శ్రీ నూరుల్ అమీన్ రాజీనామా

పాక్ 'సమైక్య సంకీర్ణ పార్టీ' అధ్యక్ష పదవికి

న్యూఢిల్లీ, జనవరి 10: పాకిస్తాన్‌లో ఏడు మితవాద పార్టీలు కలసిన సమైక్య సంకీర్ణ పార్టీ అధ్యక్ష పదవికి శ్రీ నూరుల్‌అమీన్ నిన్న రాజీనామా చేశారు.

ఈయన పాకిస్తాన్ ఉపాధ్యక్షుడు.

సమైక్య సంకీర్ణపార్టీ త్వరలో కరాచీలో సమావేశం కానున్నది. శ్రీ అమీన్ రాజీనామాకు గల కారణాలను పాక్ రేడియో వెల్లడించ లేదు.

భుట్టోతో సమితి ప్రత్యేక దూత చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 10: సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక దూత డాక్టర్ విల్టో రియా విస్ప్యుయర్ గినియాన్ని రావల్పిండిలో నిన్న ఉదయం పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టోను కలుసుకుని సంభాషణలు జరిపారని పాక్ రేడియో ప్రకటించింది.

సమితి దూత నేడు ఢిల్లీ వస్తున్నారు.

ఒరిస్సా బంద్

భువనేశ్వర్, జనవరి 10: నేటి రాష్ట్ర శాసన సభ కార్యక్రమంలో పాల్గొన రాదని, శాసనసభలోని ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్ మితవాద కమ్యూనిస్టు, పి. ఎస్. పి పార్టీలు నిర్ణయించుకున్నాయి. నేడు రిపబ్లిక్ డే జరిపాలని యీ పార్టీలు ముందుగానే పిలుపు యిచ్చాయి.

న్యూఢిల్లీ, జనవరి 10: షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను కలిసికొనడానికి ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీకి రావడం లేదని, ఆయనను వారు నేడు ఢాకాలోగే కలిసికోవాలని భావించారనీ బంగ్లాదేశ్ మంత్రి శ్రీ సమద్ నిన్న ఇక్కడ చెప్పారు.

బంగ్లాదేశ్ పర్యటన ముగించిన భారత్ పక్షం జోక్యాని సమ్మతించబోము

పాకిస్తాన్‌కు జగ్‌జీవన్‌రామ్ స్పష్టీకరణ

బొంబాయి, జనవరి 10: భారత్—పాకిస్తాన్‌ల మధ్యగల అంతర్జాతీయ వివాదాన్ని సమ్మతి సంతృప్తికరంగా పరిష్కరించుకునేందుకు జరిపే సంప్రతింపులలో భారత్ మూడవ పక్షం జోక్యాన్ని అంగీకరించదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ పాకిస్తాన్‌కు నిన్న తిరిగి స్పష్టం చేశారు.

మూడవ పక్షం జోక్యం చేసుకుంటే ఈ ప్రాంతంలో దేశాలను రిలీజియడం కాగలదని కిన్న నిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

అంతకుముందు నాసిక్ దళాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంజాబులోనే మూడవ పక్షం జోక్యం వల్ల ప్రయోజనం పొందినవ్వు విషయాన్ని ఉట్టోగుర్తించవలసిన తాము ఆశిస్తున్నామన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం కనుగొన బడేవరకు పాక్ పరిపాలన్లో శత్రుత్వపు చోటు మంచి భారత్‌పేరలు కదలంబోనని జగ్‌జీవన్ రామ్ స్పష్టం చేశారు.

బంగ్లాదేశ్‌లో వుండటం ఇక అవసరం లేదని భావించినప్పుడే అక్కడ నుంచి భారత సైన్యాలను ఉపసంహరిస్తామని ఆయన పేరు.

ఇటీవలి భారత్, పాక్ యుద్ధంలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిర్వహించిన పాత్రను ఆయన విమర్శించారు.

పాకిస్తాన్‌లో సైన్యాధికారి భారత్ ఎల్లప్పుడు కోరుకున్నదని భారత్, పాక్, బంగ్లాదేశ్‌లకు గల సమస్యలో సామ్యం కలదని ఈ దేశాల ప్రజల జీవన స్థాయిని మెరుగు పరచడానికి కృషి జరుగవలసి వున్నదని రక్షణమంత్రి అన్నారు.

ముజీబ్ విమానం నికోసియా రాక

గంటన్నర ఆగి ఢిల్లీ పయనం

నికోసియా, జనవరి 10: బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్‌ను ఢిల్లీకి తీసుకువస్తున్న బ్రిటిష్ రాయల్ విమానం దళానికి చెందిన కామెట్ విమానం నిన్న ఇక్కడి విమాన నాశ్రయంలో ఇంధనం నింపుకొనడానికి గంటసేపాటు ఆగింది.

బ్రిటిష్ వైమానిక స్థావరంలో వుండు ముజిబుర్ ప్రత్యేకం వారిని కలుసుకోలేదు.

ఈ విమానం నిన్న రాత్రి భారత కాలమానం ప్రకారం 9—30 గంటలకు ఇక్కడ నుంచి బయలుదేరినదని, ఢిల్లీ చేరే లోపుగా ఇంధనాలు అవసరమని అని కారులు చెప్పారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05
ఆంగ్లంలో వార్తలు: ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00. సా. 6.00 రా. 9.00.

బుధవారం జనవరి 12

హైదరాబాద్—ఎ

405.4 మీ

విశాఖపట్నం 322.6 మీ
కడప 333.3 మీ

సా. 5.30 నుండి రా. 10.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 గానసుధ 7.15 పద్మజ, 7.45 వార్తావాణి, 8.20 వేణువు

మ. 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వేణువు 1.30 మహిళా సమాజం

సా. 5.30 విజయవాడ వార్తలు 6.05 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామ సీమలు 7.00 అనగ అనగ 7.15 ఇల్లూ వాకిలీ 7.30 చిత్ర సీమ 7.45 నాటిక 8.15 పద్మజ - ఇందిర: గాత్రం 9.15 చిత్రసీమ 10.00 జనగణమన.

హైదరాబాద్—బి

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనాం 7.35 హిందూస్థానీ సంగీతం 7.50 తరుణ తరం 8.00 కర్ణాటక సంగీతం 8.20 చిత్ర సీమ 8.35 రీల్మీగానే 9.00 ఫిల్మీగానే

మ. 2.00 షోనాట్ 2.20 ఫిల్మీగానే 2.30 శాస్త్రీయ సంగీత్

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 ఫిల్మీగానే 7.05 పాశ్చాత్య కార్యక్రమం 7.20 పల్లె పట్టు 8.35 ప్రాదేశిక సంగీత్ 9.00 ఫిల్మీగానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

విశాఖపట్టణం 322.6 మీ
ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భజనావళి 6.40 సూక్తి ముక్తావళి 6.55 దేశభక్తి గీతాలు 7.15 గోటువాద్యం 8.20 హైదరాబాద్ వార్తలు.

మ. 11.45 చిత్ర తరంగిణి 12.05 అలత్తూర్ శ్రీనివాస అయ్యర్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పసిడిపంటలు 2.10 గోటువాద్యం

సా. 5.30 అలత్తూర్ శ్రీనివాస అయ్యర్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 జానపద గీతాలు 6.45 వెలుగుబాట 7.15 పంటసీమలు 7.45 నాటిక 8.15 లలిత సంగీతం 8.30 యువ భారతి 9.15 ఉభయకుశలోపరి 10.30 జనగణమన.

మద్రాస్—ఎ

416.7 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.04 గోతస్తుతి 6.35 సంగీతామృతం 7.30 నటి నిమర్శనం 7.45 పి.ఎస్. పదాచలం 9.04 చిత్రగానం

మ. 12.00 ప్రత్యేకకార్యక్రమం 12.04 పయోలిన్ 12.50 మెల్లిస్వై 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పాటశాలకు 2.30 గాత్రం 3.24 మెల్లిస్వై

సా. 5.00 వాద్యసంగీతం 5.04 గాత్రం 6.30 స్వీటు బిట్ 6.35 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.25 నాడోడి కథై 8.00 నాటక 8.30 ఇస్వై చెల్లం 9.15 వాద్యకం 9.45 పిలూజై 10.00 పిరుంది కట్టవై 11.04

(8 వ కాలం తరువాయి)

ఈ ఏడు రాష్ట్రంలో 6 లక్షల టన్నుల బియ్యం సేకరణ

పౌర సరఫరా మంత్రి వెల్లడి: ఉప్పుడు బియ్యం ఎగుమతిపై ప్రభుత్వ వైఖరి వివరణ

విజయవాడ, జనవరి 10: "రాష్ట్రంలో ఈ ఏడాది మూడున్నర లక్షల టన్నుల బియ్యం సేకరించాలని మొదట అనుకున్నాం. కాని ఇప్పుడు ఈ లక్ష్యాన్ని 6లక్షల టన్నులకు పెంచాము. గత ఏడాది మాదిరిగా ధరలు పెరగడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వబోదు" అని రాష్ట్ర పౌర సరఫరాలమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నిన్న కోస్తా మిల్లర్ల సభలో ప్రకటించారు. మిల్లర్లు నూరు సేకరించే లెవీ శాతాన్ని ఆయన సమర్థించారు.

శ్రీ సుబ్బారాయుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో ధాన్యం ధరలు కనీవిని ఎరుగనంతగా ఇటీవల పెరిగాయని, ఇతర రాష్ట్రాలనుంచి కూడా ఆహార ధాన్యాలను తెప్పించుకోవలసి వచ్చిందన్నారు. ధాన్యం రైతుల దగ్గర వున్నదా, వ్యాపారస్తుల దగ్గర వున్నదా లేక బయటకు పోయిందా అని ఆయన ప్రశ్నించి, చాలావరకు రాష్ట్రం బయటకు సరఫరా అయిపోయింది అని చెప్పారు.

రాష్ట్రం అవసరాలకు తగినంతగా ధాన్యం నిల్వలు వుండడం అవసరమని ఆయన అన్నారు. ఇటీవలే కోటిమంది శరణార్థులను పోషించవలసి వచ్చిన భారతదేశం ఇప్పుడు 7 కోట్ల మంది బంగ్లాదేశ్ ప్రజలను ఆదుకోవలసి వచ్చిందని, ఈ బాధ్యతలో మనం కూడా ప

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. పుష్యమాస బ. దశమి
1972వ సం. జనవరి 11 మంగళవారం
తిథి: బ. దశమి: వ. 1.02, విశాఖ: వ. 2.10, శూలవ్యం: ఉ. 7.37 వరకు.
వర్జ్యం: వ.6.30 మొదలు.

1972వ సం. జనవరి 12 బుధవారం
తిథి: బ. ఏకాదశి: వ. 2.51, అనూరాధ: వ.4.12, శూలవ్యం: ఉ. 8.12 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యెజనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు బగ సుఖమొసగని
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. పుష్యమాస బ. దశమి
మంగళవారం

బంగబంధు షేక్ ముజీబ్

బంగబంధు షేక్ ముజీబ్ విడుదల అయి స్వదేశం చేరుకున్నారు. దారిలో భారత దేశంలో కొద్ది గంటల పాటు ఆగి బంగ్లాదేశ్‌కు, బంగ్లాదేశ్ ప్రజలకు భారత దేశం చేసిన సహాయానికి కృతజ్ఞత తెలుపుకున్నారు. భారతదేశం చేసిన ఆ సహాయాన్ని ఎన్నటికీ మరచిపోలేమన్నారు.

రావల్పిండి నుంచి లండన్ చేరుకొని, అక్కడి నుంచి బయలుదేరి ఢాకా చేరుకొనే లోపల షేక్ ముజీబ్ అతి ప్రాముఖ్యమైన మంతనాలు గూడా సాగించారు. ఇంతలో మొదటి మంతనాలు లండన్‌లో బ్రిటిష్ ప్రధాని హీత్‌తోను, బ్రిటిష్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్‌తోను జరిగాయి. ఇక్కడ భారతదేశంలో ఆగిన సందర్భంలో ప్రధాన మంత్రి శ్రీమతి గాంధీతో షేక్ ముజీబ్ రెండవ మరితనం సాగించారు. ఈ మంతనాలు సంతృప్తికరంగా జరిగాయనడంలో సందేహం ఏమీ లేదు. బ్రిటన్‌గూడా షేక్ ముజీబ్‌ను రాజ్యాధినేతను గౌరవించే పద్ధతిలో గౌరవించింది. భారత దేశంలో ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు అఖండంగా ఉన్నాయి.

ఇట్లా ఆయన విడుదల, ఆ విడుదల తర్వాత ఆయన ఢాకా యాత్ర శుభోదర్కంగా కొనసాగాయి. ఇందుకు తగినట్లుగా ప్రపంచంలో ఎక్కువ దేశాలు క్రమ క్రమంగా ఉపఖండంలో బంగ్లాదేశ్ వాస్తవికతను గుర్తించడానికి సిద్ధపడుతున్న ధోరణులు కూడా కన్పిస్తున్నాయి. ఇప్పుడు అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ స్థితిగతిని చక్కదిద్దుకొనడం అన్నది ఒక్కటేగాక, బంగ్లాదేశ్ పునర్నిర్మాణ బాధ్యతలు గూడా మిక్కుటమై ఉన్నాయి. ప్రపంచంలో ఇంతవరకు ఏ దేశంగాని, బంగ్లాదేశ్ ఎదుర్కొన్నన్ని కష్టాలను, విధ్వంసాలను ఎదుర్కొని ఉండదు. ఆ దేశము, ఆ జాతి అంత నిగ్రహాన్ని, ఓర్పును కూడా ఏ ఇతర దేశము గూపించి ఉండదు. ఈ ఒక్క దానికే షేక్ ముజీబ్ నాయకత్వాన్ని ప్రపంచం హర్షించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బంగ్లాదేశ్‌లో విముక్తి పోరాటం జరిగిన కాలంలో షేక్ ముజీబ్ పట్టుకు పాకిస్తాన్ కారాగారంలో మగ్గుతూ ఉన్నప్పటికినీ, ఆయన ఆత్మశక్తి, ఆ ఉద్యమాన్ని పాలిస్తూ, ప్రోద్బలపరుస్తూ, సభ్య కూర్పులను దిద్దుతూ, తన ప్రభావాన్ని ప్రదర్శించుకుంటూ వచ్చింది. బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ తాజుద్దీన్ షేక్ ముజీబ్ లండన్‌లో ఉండగా టెలిఫోన్‌లో మాట్లాడుతూ 'మీ ఆదేశాలన్నీ అక్షరశః పాలించాం' అని అన్నప్పుడు దాని అర్థం అదే.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటం స్వాతంత్ర్యము, ప్రజాస్వామ్యము, సోషలిజము, సెక్యులరిజము ప్రాతిపదికగా కొనసాగింది. ఇప్పుడు ఆ దేశం పునర్నిర్మాణం గూడా అదే విధంగా జరగవలసి ఉంది. తమ ఢిల్లీ ప్రసంగంలో షేక్ ముజీబ్ ఈ విషయాన్ని చాలా విశదం చేశారు. ఆయన ఇట్లా అన్నారు: 'నేను నా ప్రజలలోనికి వెడుతున్నాను. అక్కడ బ్రహ్మాండమైన పనులు సాధించుకున్న విజయాన్ని శాంతి, అభివృద్ధి, సౌభాగ్య సాధన మార్గంగా దిద్దవలసి ఉంది. ఎవరి పట్లగాని హృదయంలో నేనుద్వేషం పెట్టుకొనడం లేదు. అసత్యాన్ని సత్యం జయించిందని, అసభ్యతను సభ్యత జయించిందని, పిరికితనం మీద వీరత్వం విజయం పొందిందని, న్యాయం అన్యాయాన్ని ఓడించిందని—అన్న తృప్తితో నా ప్రజల మధ్యకు వెడుతున్నాను'.

ఇప్పుడు ఆ సత్యము, ఆ సభ్యత, ఆ ధైర్యము, ఆ న్యాయం బంగ్లాదేశ్ అభ్యుదయ సాధనలో శాంతి సాధనలో, ప్రపంచ రాజ్యాలమధ్య ఉద్దేశాల ఉపశమన సాధనలో వినియోగం అయి, బంగ్లాదేశ్ ప్రజలకు, భారత ఉపఖండం ప్రజలకు, ప్రపంచ ప్రజలకు ముదావహమైన పద్ధతిలో బంగబంధు షేక్ ముజీబ్ బంగ్లాదేశ్‌ను దిద్దగలరని, భారత ఉపఖండంలో శాశ్వత శాంతి సాధనకు భారత దేశంతో కలసి కృషి చేయగలరని అనడంలో సందేహానికి ఆస్కారం లేదు.

ఈ శుభ సందర్భంలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టోను ప్రశంసించవలసి ఉంది. బంగబంధును ఎంతటి బలవంతము లేకుండా విడుదల చేస్తామని చెప్పి ఉన్నారు. విడుదల చేశారు. అసలు ఆ విడుదలను ఇంత ఆలస్యం ఎందుకు చేశారు అన్నది మా తమే ప్రశ్న తప్ప, ఎట్టకేలకు విడుదల చేసినందుకు ఆయన్ని అభినందించవలసే ఉంది. ఇప్పుడు ఇందువలన ప్రాదుర్భావం చెందుతున్న సౌహార్దతలో శ్రీ భుట్టో కూడా భారత ఉపఖండం సరుగ శ్రేయస్సుకు దారి తీయగల విధానాల దిక్కుగా తమ ఆలోచనలను మళ్లించ గలిగితే అది ఇంకా సంతోషించవలసిన విషయం అవుతుంది. అటువంటి తొలి ఆలోచనగా శ్రీ భుట్టో బంగ్లాదేశ్‌ను స్వతంత్ర రాజ్యంగా పరిగణించి, గుర్తించగలిగితే, అప్పుడు ఉపఖండం చరిత్రలో నిజంగా నూతన అధ్యాయం ప్రారంభం అవుతుంది.



ప్రధానమంత్రితో చర్చ: ముజీబ్ సంతృప్తి

(1వ పేజీ తరువాయి)

చారు.

బ్రిటిష్ ప్రధాని హీత్‌తో తాను జరిపిన సంభాషణలు ఆనక్తికరమైనవని కూడా ఆయన అభివర్ణించారు. ఈ చర్చలు తనకు సంతృప్తి కలిగించలేదని ఆయన అన్నారు.

షేక్ ముజిబుర్‌రహమాన్, ప్రధాని శ్రీమతి గాంధీలు విమానాశ్రయం నుంచి రాష్ట్రపతిభవన్‌కు వచ్చిన వెంటనే తమ చర్చలు ప్రారంభించారు. కొంతసేపు తరువాత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని, ఇతర ప్రముఖులతో కలసి ముజిబుర్‌రహమాన్ రాష్ట్రపతి భవన్ అవరణలో పోటో తీయించుకొని, విలేఖరుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

రక్తపాతానికి గురి అయి దురదృష్టవంతులైన ప్రజలను గురించి, వారి ఆత్మలకు శాంతి కలిగేందుకు భగవత్ప్రార్థనను గురించిన ఆలోచనలు ఇప్పుడు తన మనసులో మెదలుతున్నవని ముజిబుర్ అన్నారు.

యుద్ధ ఖయిదీలను గురించి విచారణ జరిపేందుకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని మీ ప్రభుత్వం భావిస్తోందా? అని ప్రశ్నించగా, తన దేశ ప్రజలపై పాకిస్తాన్ సైనిక పాలకులు సాగించిన రక్తపాత పూరిత మైన నేరాలను గురించి విచారణ జరిపేందుకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలసినదిగా అంతర్జాతీయ న్యాయవేత్తలకు తాను విజ్ఞప్తి చేయగలనని రహమాన్ అన్నారు. వారు మా ఆర్థిక వ్యవస్థను, కమ్యూనికేషన్ వ్యవస్థను, ఆహారధాన్యాలను మేధావులను నాశనం చేశారు. కాని ప్రజల అవుత్పాదక శక్తిని వారు ధ్వంసం చేయజాలరు" అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌నుంచి భారత సేనలు ఎప్పుడు ఉపసంహరింపబడతాయని మీరు విశ్వసిస్తున్నారు? అని అడిగిన ఒక ప్రశ్నకు రహ్మాన్ బదులు చెబుతూ, తాను ఎప్పుడు అడిగితే అప్పుడు ప్రధాని శ్రీమతి గాంధి ఈ సేనలను ఉపసంహరించగలరని తనకు తెలుసునని, ఆమె మా దేశాన్ని స్వతంత్ర దేశంగా గుర్తించారని అన్నారు. సేనల ఉపసంహరణ అప్పుడే ప్రారంభమయినట్టు తనకు చెప్పబడిందని అన్నారు.

తన ప్రజలు తనను కలుసుకొనడానికి ఆతురతచెందుతున్న కారణంగా స్వదేశానికి తిరిగివెడుతూ నేను కలకత్తాలో ఆగలేక పోవడం వట్ల తన విచారాన్ని ఆయన వ్యక్తం

(మిగతా 7వ కాలంలో)

బాంగ్లాదేశ్‌ల స్నేహం: షేక్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

రోజుల క్రితం బంగ్లాదేశ్ మేధావులకు మూకుమ్మడిగా హతమార్చడం గురించి షేక్ ప్రస్తావిస్తూ, ఇది పిరికిపందలు చేసే పని అని అన్నారు. బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తానీయులు జరిపిన పైశాచిక కృత్యాలు, లేదా పిరికితనంతో చేసిన దుర్మార్గాలు చరిత్రలో సాటిలేనివని ఆయన చెప్పారు. బంగ్లాదేశ్ ప్రజలు నరకయాతన అనుభవించారని ఆయన గొంతు గద్గదంకాగా అన్నారు.

తల్లులను, అక్కాచెల్లెండ్రను వారికుటుంబాలలోని పురుషుల ఎదుటే చెరిచారని ఆయన అన్నారు. బెంగాలీలు చేసిన నేర మేమిటి? బహుశా గౌరవప్రదంగా జీవించాలని బెంగాలీలు అనుకోవడం పశ్చిమ పాకిస్తానీయుల దృష్టిలో నేరమేమో? అని ఆయన చెప్పారు.

బెంగాలీలు శాంతియుతంగా జీవించాలను కొన్నారు కాని అందుకు మారుగా బుల్లెట్లు వచ్చిపడ్డాయన్నారు.

బంగ్లాదేశ్ ఇప్పుడు సర్వ స్వతంత్రమైన దేశమని, భారత బంగ్లాదేశ్‌ల మైత్రి శాశ్వతం కాగలదని, శాంతి, సామరస్యాలతో ఉభయ ప్రజలు జీవించగలరని ఆయన పేర్కొన్నారు.

భారత ప్రజలు, భారత సాయుధ దళాలు, భారతీయ నాయకులు చూపించిన సానుభూతి, కారుణ్యం మరువలేనివని, పశ్చిమ పాకిస్తానులో తాను 9 నెలలపాటు ఖయిదీగా ఉన్నానని భారతదేశపు మహాత్తర నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధి తన విడుదలను సాధించడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారని, వ్యక్తిగతంగా ఆమెకు యనెంతో ఋణపడి ఉన్నానని షేక్ అన్నారు.

"భారత ప్రజలు శాంతి సందేశాలు కారని నాకు తెలుసు. అయినా తమ అవసరాలను మానుకుని లక్షలాది మా ప్రజలకు ఆహారాన్ని, ఆవాసాన్ని కల్పించారు. ఈ విషయాన్ని మేము జన్మ జన్మలకూ మరచిపోలేము" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ ఇప్పుడు స్వేచ్ఛా దేశంగా అవతరించింది. ఎవరిపట్లనూ, ఏ దేశం పట్లనూ నాకు శత్రుభావంగాని, ద్వేషంగాని లేదు. బంగ్లాదేశ్ పునర్నిర్మాణంలో ప్రపంచమంతటా గల శాంతికాముకుల నుంచి సకల సహాయం అందుతుందని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యానికి, సామ్యవాదానికి, లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నదని ఆయన ప్రకటించారు.

నా విధానానికి, శ్రీమతి ఇందిరాగాంధి విధానానికి అంత సామ్యత ఎందువల్ల ఉన్నదని చాలామంది తరచూ నన్ను అడుగుతూ ఉంటారు. ఇందుకు కారణం ఒకటే. మా దృక్పథాలలో, విశ్వవలలో, ఆశయాలలో సామ్యత ఉన్నది" అని ఆయన స్పష్టం చేశారు.

తాను తన దేశానికి తిరిగి వెడతాననిగాని, తన ప్రజలను కలుసుకుంటానని గాని రెండు రోజుల క్రితం వరకు కూడా తాను అనుకోలేదని ఆయన అన్నారు.

మీ ప్రజలు, మీ సాయుధ దళాలు, మీ ప్రధానమంత్రి నా విడుదలకు కారకులు అని ఆయన తెలిపారు.

నేను స్వదేశానికి తిరిగి వెళ్లిన తరువాత ఇదివరలో నేనెరిగి ఉన్న నా సహచరులను, మేధావులను ఎంతమందిని కలుసుకోగలనో నాకు తెలియదు. పశ్చిమ పాకిస్తానీయులు లొంగిపోవడానికి రెండు రోజుల ముందు నా సహచరులను, మేధావులను అనేకమందిని దారుణంగా చంపివేశారు. ఇలాంటి పిరికిపందల చేష్టలు, నికృష్టమైన నేరాలు చరిత్రలో కనలేదు, వినలేదు అని షేక్ చెప్పారు.

భారత ప్రజల దగ్గర సెలవు పుచ్చుకొంటూ తన ప్రసంగాన్ని ముగిస్తూ, జై బంగ్లా, జైహింద్, జై ఇందిరాగాంధి అని షేక్ ఉచ్చస్వరంతో నినాదాలు చేశారు.

ఆకుపచ్చనిపరధరించిన శ్రీమతి ఇందిరాగాంధి వెంటనే వైకు దగ్గరకు వచ్చి షేక్ ముజిబుర్‌రహమాన్ జిందాబాద్ అని నినాదం కావించారు. ప్రజలు దిక్కులు పిక్కటిల్లేలాగున షేక్ ముజిబుర్‌రహమాన్ జిందాబాద్ అని నినాదాలు చేశారు.

ప్రధాని ప్రసంగం

షేక్ ప్రసంగించడానికి ముందు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ ఇలా అన్నారు: బంగబంధు షేక్ ముజిబుర్‌రహమాన్ మన మధ్య ఉన్నారు. భారత ప్రజలకు ఇదిఎంతో సంతోషకరమైన రోజు. తన ప్రజలను విముక్తం కావించి, వారికి క్రొత్త జీవితాన్ని ప్రసాదించడానికి షేక్ తన శక్తిని నెరవేర్చుకొన్నారు. ఆయన భవితకరంగా ఖయిదు చేయబడినప్పటికీ, ఆయన ఆత్మబందీ కాలేదు. స్వాతంత్ర్య పోరాటంలో బంగ్లా ప్రజలకు ఆయన ఉత్తేజాన్ని ఇచ్చారు. వారు ఈనాడు స్వేచ్ఛ పొందారు. భారత్ ఏ ఆశయాల వల్ల ఉత్తేజిత మయినదో ఆ ఆశయాలవల్లనే బంగ్లాదేశ్ ప్రజల పోరాటం కూడా ఉత్తేజితమైనది. నేను కూడా ప్రజలకు మూడు వాగ్దానాలను చేశాను. వాటిని నెరవేర్చుకున్నాను. శరణార్థులకు తిరిగివెళ్లే పరిస్థితి ఏర్పడేటట్లు చూడాలని, బంగ్లాదేశ్ ప్రజలకు, ముక్తివాహినికి అన్నివిధాలా తోడ్పడాలని, షేక్ విడుదలను సాధించాలని నేను చెప్పి ఉన్నాను. షేక్ ఇప్పుడు స్వజనాన్ని, కుటుంబాన్ని కలుసుకోవడానికి తిరిగివెడుతున్నారు. పటిష్టమైన, ప్రగతిశీలకమైన దేశ నిర్మాణం, ప్రజలకు క్రొత్త జీవనం ప్రసాదించడం అనే మహత్తరమయిన సవాలును ఆయన ఎదుర్కోబోతున్నారు".

ప్రజలు బంగబంధు, ప్రసంగాన్ని విన డానికి నోటి తెల్లవారు జామునుంచి రావడం ప్రారంభించారు. ఎముకలు కొరికే చలిలో కూడా వారు చాలా వోపికగా కూర్చున్నారు.

చెన్నపురి, జనవరి 10: చెన్నపురికు చెందిన శ్రీ వాసిరెడ్డి నిత్యానందరావు రక్షణ నిధికి రూ. 50 విరాళంగా ఇచ్చారు. ఆయన స్థానిక ఎ. ఎస్. ఆర్. సాంస్కృతిక సంఘం కార్యదర్శి.

(7వ నేటి పత్రికలో ప్రచురితమైన నట్లు ఎస్. టి. ఆర్. సంఘానికి కాదు)

ఢిల్లీలో షేక్ ముజీబ్‌కు ఘన స్వాగతం

(1వ పేజీ తరువాయి)

గలవడంలో మాకు ఏ సందేహమూ లేదు.

చరిత్రాత్మకమైన ఈ సమయంలో దేశాధినేతగా మీరు మా దేశానికి తిరిగివెడుతున్నందువల్ల, ఆ ప్రాంతంలో చిరంతనమైన శాంతి ఏర్పడడానికి దోహదం కాగలదు అని రాష్ట్రపతి అన్నారు.

బంగ్లాదేశ్ పునర్నిర్మాణంలో ఎదుర్కొనవలసిన గురుతర కార్యభారాన్ని గురించి ప్రస్తావించి శ్రీ వి. వి. గిరి ఇలా అన్నారు:

కొంప గోడు కోల్పోయి, భారతదేశంలో తలదాచుకోడానికి శరణార్థులుగా వచ్చి, ఇప్పుడు బంగ్లాదేశ్‌కు తిరిగి వెడుతున్న ప్రజలకు పునరావాసం కల్పించడమన్నది ఇప్పుడు మీ దేశం ఎదుర్కొని పరిష్కరించవలసిన తక్షణ సమస్యలో ఒకటి. మీ నాయకత్వం క్రింద బంగ్లాదేశ్ ప్రజలు సాంఘిక, ఆర్థికాభ్యుదయ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతా పూర్వకంగా తోడ్పడతారనడంలో నాకు సందేహం లేదు. మన రెండు దేశాల మధ్య దృఢమైన స్నేహం ఏర్పడింది. రెండు దేశాలు ప్రజాస్వామ్యం, సామ్యవాదం, మతాతీత లౌకిక వ్యవస్థ అనే ధర్మానికి అంకితమై ఉన్నాయి. మీ ప్రయత్నంలో కృతకృత్యులు కావాలని కోరుతూ మీకు, మీ ప్రజలకు నా శుభాకాంక్షలు.

జై బంగ్లా, జైహింద్ అంటూ రాష్ట్రపతి తమ ప్రసంగంలో ముగించారు.

షేక్ ముజిబ్ కృతజ్ఞత

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహాత్మత్తమైన నాయకత్వం క్రింద నడుస్తున్న మహత్తర భారత ప్రజలకు, ప్రభుత్వానికి స్వయంగా కృతజ్ఞత తెలుపుకొనడం నా కనీస ధర్మం గనుక ఢాకా వెళుతూ ఇక్కడ దిగడానికి నేను అంగీకరించాను అని షేక్ ముజిబ్ తనకు లభించిన స్వాగతానికి సమాధానం చెబుతూ అన్నారు.

ముజిబ్ ప్రసంగం పూర్తి పాటం

సోనార్ బంగ్లాకు తన యాత్రను సాధ్యం చేసినందుకు ముజిబుర్‌రహమాన్ భారత్‌కు కృతజ్ఞతాభివందనలు తెలిపారు. తన ఈ యాత్ర ఆంధ్రకారము నుంచి వెలుగులోకి, నిర్బంధం నుంచి స్వేచ్ఛకు, నైరాశ్యం నుంచి ఆశలోనికి చేసే యాత్రగా ఆయన అభివర్ణించారు.

ముజిబ్ తమ ప్రసంగంలో ఇలా చెప్పారు:

నాకు ఇది మహా ఆనందదాయకమైన సమయం. బంగ్లాదేశ్ వెడుతూ, మీ గొప్ప దేశానికి చరిత్రప్రసిద్ధమైన ఈ రాజధానిలో ఆగడానికి నిర్ణయించుకున్నాను. మహాత్మత్తమైన ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వాన మా ప్రజలకు ఉత్తమ మిత్రులుగా తోడ్పడ్డ భారత ప్రజలకు, ప్రభుత్వానికి స్వయంగా కృతజ్ఞత తెలుపుకోవాలని వచ్చాను. ఇది నేను కనీసం చేయవలసిన పని. శ్రీమతి గాంధి, మానవులకే గాదు మానవ జాతికే మహా నాయకురాలు (హర్షధ్వానాలు).

నా ఈ యాత్రను సుగమం చేయడానికి మీరు యావన్మంది నిర్విరామ సాహసోపేతంగా త్యాగం చేసి కృషి చేశారు. తొమ్మిది నెలల తరువాత ఎట్టకేలకు నేను కలలు కన్న సోనార్ బంగ్లాకు వెడుతున్నాను. ఈ తొమ్మిది నెలల్లో నా ప్రజలు కొన్ని శతాబ్దాలనే దాటిపోయారు.

నన్ను నా ప్రజలనుండి వేరు చేసినప్పుడు నా ప్రజలు శోకించారు. నన్ను నిర్బంధంలో ఉంచినప్పుడు తెగించి పోరాటం సాగించారు. ఇప్పుడు వారు విజయులు నేను వారి వద్దకు వెడుతున్నాను.

కోట్లాది నా ప్రజల విజయ దరహాసాంతులను చూడడానికి వెడుతున్నాను. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సార్వభౌమాధికార ప్రతిపత్తిని పొందిన బంగ్లాదేశానికి వెడుతున్నాను. ఈ విజయాన్ని శాంతి, సౌభాగ్య పథంలోకి మలచడమనే బ్రహ్మాండమైన కర్తవ్యాన్ని నిర్వహించడానికి నా ప్రజల వద్దకు నేను వెడుతున్నాను. నా మనస్సులో ఎవరిపైనా ఎటువంటి ద్వేషమూ లేదు. అసత్యంపై సత్యము, ఉన్మాదంపై వివేకము, పిరికితనంపై సాహసము, అన్యాయంపై న్యాయము ఎట్టకేలకు విజయం సాధించాయన్న సంతృప్తితో వెడుతున్నాను".

జై బంగ్లా, జైహింద్ అని షేక్ ముజిబ్ తమ ప్రసంగం ముగించారు.

మార్గ మధ్యంలో చరిత్ర ప్రసిద్ధి కెక్కిన ఈ దేశం రాజధాని సందర్శించగలుగుతున్న ఘడియ నాకు మహదానందకరం, లొమ్మిది నెలలు నా ప్రజలు ఎన్నో క్లేశాలు అనుభవించారు. ఇప్పుడు నేను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, సార్వభౌమాధికారాన్ని పొందిన బంగ్లాదేశ్‌కు వెడుతున్నాను అని అన్నారు.

అధికారిక స్వాగతోత్సవం అనంతరం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, షేక్ ముజిబ్‌కు దవుత్య ప్రతినిధులు చేరి ఉన్న ఆవరణలోకి తోడ్కొని వెళ్లారు.

తరువాత షేక్ ముజిబ్, శ్రీమతి గాంధి కంటోన్మెంటు ప్రాంతంలోని పెరేడ్ గ్రౌండ్స్‌కు వెళ్లారు. అక్కడ షేక్ ముజిబ్ బహిరంగసభలో ప్రసంగించారు. త్రోవ పొడుగునా, గడ గడ వణుకుతూ చలిలో వేలాది ప్రజలు రెండు వైపులా బారులు తీర్చి నిలిచి జై బంగ్లా, షేక్ ముజిబ్ జిందాబాద్ అంటూ జయధ్వానాలు చేశారు.

షేక్ ముజిబ్, శ్రీమతి గాంధి పాలంకు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెరేడ్ గ్రౌండానికి రాగానే 'జై బంగ్లా' నినాదాలు దిక్కులు మార్మోగాయి. స్వతంత్ర బంగ్లాదేశ్ నిర్మాత షేక్ ముజిబ్‌ను దర్శించడానికి, ఆయన ప్రసంగాన్ని వినడానికి అక్కడ చేరిన వేల జనం నీరుభయులను చూడగానే ముజిబుర్‌రహమాన్ జిందాబాద్, ఇందిరా గాంధి జిందాబాద్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

పింగళి లక్ష్మీకాంతం కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: ప్రముఖ కవి, విమర్శకులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం నిన్న రాత్రి 12 గంటలకు ఇక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో పరలోకగతులైనారని తెలిసినదానికి విచారిస్తున్నాము. ఆయనకు వయస్సు 80 సంవత్సరాలు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

కవిగా, విమర్శకుడిగా రాణించిన, తపస్సు ప్రతీక స్థానాన్ని ఆంధ్ర సాహిత్య రంగంలో ప్రదర్శించుకున్న ఆచార్య లక్ష్మీకాంతం నిర్యాణం తెలుగు సాహితికి తీరనిలోటు.

ఆచార్య లక్ష్మీకాంతం 1892 జనవరి 10వ తేదీన కృష్ణా జిల్లా ఆర్తమూరులో జన్మించారు. దేవరెడ్డి, నుచిలీపట్నంలో విద్యాభ్యాసం చేశారు. నోబెల్ కళాశాలనుండి పట్టభద్రులైనారు. 1927 లో ఆయన మద్రాసు విశ్వకళా పరిషత్ నుండి ఎం. ఎ. పట్టం పొందారు. శ్రీ లక్ష్మీకాంతం నటులు నాటక ప్రయోక్త, విద్యార్థి దశలో నాటకాల్లో చేయగా వచ్చిన డబ్బుతో విద్యాసమర్జన చేసుకున్నారు.

అష్టావధానం, శతావధానంచేసి శ్రీ లక్ష్మీకాంతం నిరుపమానమైన కీర్తి గడించారు.

తొలుగంగబిట్టర్ నోబుల్ పైస్కూలులోనూ, తర్వాత నోబుల్ కళాశాలలోనూ ఆయన తెలుగు పండితునిగా పని చేశారు. 1949 వరకు ఆంధ్ర విశ్వ కళా పరిషత్ తెలుగుశాఖలో ఆచార్యులుగా వున్నారు.

1953 నుంచి 1961 వరకు ఆయన విజయవాడ ఆకాశవాణికార్యక్రమ సలహాదారుగా పని చేశారు. ఆయన ఆకాశవాణిలో పలు సంస్కృత నాటకాలకు ప్రయోక్తగా వ్యవహరించారు.

శ్రీ లక్ష్మీకాంతం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులుగా వున్నప్పుడు రాజమండ్రి వీరేశలింగం సుప్రసిద్ధ పుస్తక భాండాగారంలో ఆంధ్ర గ్రంథాల సూచికను తయారుచేశారు. 25 యక్షగానాలు, ద్విపద భారతం ఆయన సంపాదకత్వాన ప్రచురింపబడినవి.

శ్రీ లక్ష్మీకాంతం 1961 నుంచి 1965 వరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు భాష ప్రధానాచార్యులుగా పని చేశారు. అంతకు ముందు ఆయన మద్రాసు విశ్వవిద్యాలయంలో ప్రాచ్య భాషా పరిశోధకుడుగా పనిచేసి నిమ్నపురాణంపై వ్యాఖ్యానం వ్రాశారు. ప్రభావతి ప్రద్యుమ్నంపై పరిశోధక వ్యాసం వ్రాశారు.

శ్రీ లక్ష్మీకాంతం, శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు కొండవీటి జంట కవులుగా రచనలు చేశారు. ఉభయులు కలిసి వ్రాసిన సౌందరనందము, కాలకరి ప్రసిద్ధి పొందిన కావ్యాలు.

శ్రీ లక్ష్మీకాంతంగారి రచనలో మధుర పండిత రాజము, గౌతమ వ్యాసము, సాహిత్య కల్పవల్లి, కుమార వ్యాకరణము, గౌతమ నిర్వచనము ప్రముఖమైనవి. ఆంధ్ర వాఙ్మయ చరిత్రపూర్తిచేస్తున్న తరుణంలో వారు దివంగతులైనారు. నిన్న రాత్రి 81వ జన్మదినం ప్రవేశించిన కొద్ది క్షణాలకే ఆయన కన్నుమూశారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీవారు 1970లో ఆచార్య లక్ష్మీకాంతంకు విశిష్ట సభ్యత్వం, స్వర్ణ పతకం ఇచ్చి సత్కరించారు.

కీర్తిశేషులు కాటూరి వెంకటేశ్వరరావు, పింగళి లక్ష్మీకాంతం తిరుపతి, వేంకట కవుల శిష్యులలో ముఖ్యులు.

3వ కాలం తరువాయి

చేశారు. పశ్చిమబెంగాలు, కలకత్తా ప్రజలకు తాను కృతజ్ఞుడనని, తాను 15 రోజులలో పశ్చిమబెంగాలు వచ్చి, శరణార్థుల శిబిరాలు కన్నిటింటిని సందర్శించగలనని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

షేక్ ముజిబుర్‌రహ్మాన్ బంగ్లాదేశ్, భారత ప్రజల మధ్య శాశ్వత మైత్రి సంబంధాలను ధృవపరుస్తూ, తమ ప్రభుత్వము ప్రజాస్వామ్యం, మత నిరపేక్ష లేని రాజకీయ విధానం, సోషలిస్టు సూత్రాలకు కట్టుబడి ఉన్నదని ప్రకటించారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: జనవరి 11 మంగళవారం తిథి మంచిది. నక్షత్రం మంచిది కాదు. 12 బుధవారం మధ్యాహ్నము గం. 2—51 వరకు తిథి మంచిది తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది

ప్రయాణాలకు:— జనవరి 11 మంగళవారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (శ్రీవత్స యోగం మంచిది). 12 బుధవారం మధ్యాహ్నం గం. 2—51 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (సామ్యయోగం మంచిది)

(పర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను).

జన్మదినఫలం:— జనవరి 11: ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీరు క్రమాభివృద్ధిని సాధించగలరు. ముఖ్యమైన వ్యవహారాల్లో కొంతమంది మిత్రుల సహకారము లభిస్తుంది. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. కాని కొంతమంది వ్యక్తుల మీమీద దుష్ప్రచారం చేయగల ప్రమాదము ఉంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

11-1-1972 మంగళవారం

శక సం. 1893 పుష్య మాసం 21

మేషం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. అశ్విని నక్షత్ర జాతకులు పట్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

ఏ వ్యవహారంలోనూ ఇతరులమీద ఆధారపడడం తగదు. వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదావడతాయి. మృగశిర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము

మిథునం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి శైవ కార్యాలు నెరవేరతాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది సం

వెనకబడిన ప్రాంతాలపట్ల కేంద్రం ఉదాసీన వైఖరి

చిన్నరాష్ట్రాల ఏర్పాటు ఉద్యమానికి కారణమని సోషలిస్టు నాయకుడు ఫెర్నాండెజ్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిమూలంగా దేశవ్యాపితంగా చిన్నరాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రజలలో పోరాటాలుసాగుతున్నాయని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్ విన్నవించారు.

తెలంగాణా ప్రజాసమితి ద్వితీయ వార్షిక సమావేశములో నేటి సాయంత్రము ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ 5 లక్షల గ్రామాల్లో 3 లక్షల గ్రామాలు మంచినీటికైన నోచుకోలేదని అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము కృషి చేయడంలేదని, కాగా పెద్ద పట్టణాల అభివృద్ధికి విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారని ఆయన విమర్శించారు

తెలంగాణలో అన్నివర్గాల వారు జరిపిన ఆందోళన కేంద్రప్రభుత్వము గుర్తించిందని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు. 300 మంది అమరులు కోల్పోయిన ఈ ఆందోళనను ఎవరూ మర్చిపోలేరని ఆయన అన్నారు. ఈ ఉద్యమానికి కొందరు ద్రోహం చేశారని, అప్పుడే మరల దీనిని ప్రారంభించి వుండాల్సిందని, కొంత జాప్యం జరగడం విచారకరమని శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

పలు రాష్ట్రాల ఏర్పాటువల్ల దేశము గతప్రభుత్వంలోనుండే వాదనను శ్రీ ఫెర్నాండెజ్ ఖండించారు మహారాష్ట్రలో విదర్భా, కొంకణ ప్రాంతాలఆందోళన గురించి ఆయన ప్రస్తావించారు ప్రత్యేక రాష్ట్రము ఏర్పడితే తెలంగాణా సమస్యలు తీరగలవని ఆయన అన్నారు.

—:o:—

తెలంగాణారాష్ట్రం కోసం ఆందోళన

శ్రీ సత్యనారాయణరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: హిమపర్వతమువలె ఎత్తైన అవాంతరాలైనా ఎదుర్కొని ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు యువకులు, విద్యార్థులు, ఎన్. జి. ఒ. లు, ఉపాధ్యాయులు, మేధావులు, కార్మికులు సమైక్య ఆందోళన జరపగలరని తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ టి. సత్యనారాయణ రెడ్డి వక్కాణించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభమైన ప్రజాసమితి వార్షిక మహాసభకు శ్రీ సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహిస్తూ ప్రత్యేక తెలంగాణా లక్ష్యము నెరవేర్చుకోడానికి ప్రజలు ప్రజాసమితి ఒరవడికోసం ఎదురు చూస్తున్నారని, క్రొత్త నాయకత్వంకోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణా లోని 9 జిల్లాలనుండి 350 మంది ప్రతినిధులు హాజరు అయ్యారు. ఇందులో ఎక్కువ మంది జంటనగరాలకు చెందినవారు.

ఇటీవల యుద్ధంలో మరణించిన, క్షతగాత్రులైన వారి కుటుంబాలకు సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానం చేశారు. మాతృభూమి రక్షణకు అశువులు బాసిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండునిమిషాలు మౌనం పాటించారు. డాక్టర్ విక్రం శారాబాయ్, శ్రీ జి. వెంకటేశంగారల మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరావు స్వాగతం చెబుతూ దేశంలో అనేక చిన్న రాష్ట్రాలు వుండగా తెలంగాణా కూడా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు ప్రసంగిస్తూ తెలంగాణా, బంగ్లాదేశ్ ఉద్యమాలకు గల పోలికలను వివరించారు. మధ్యంతర ఎన్నికలలో తెలంగాణా ప్రజలు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వము ఖాతరు చేయలేదన్నారు. తెలంగాణా ప్రజాసమితిని కాంగ్రెస్‌లో లీనంచేసి డాక్టర్ చెన్నారెడ్డి సాధించిందేమిటని శ్రీ పురుషోత్తమరావు ప్రశ్నించారు. తెలంగాణా సమస్య పరిష్కారానికి ప్రత్యేక రాష్ట్రము ఏర్పడ్డాక అన్నారు.

పదవీ విరమణ చేసిన చీఫ్ ఇంజనీర్ శ్రీ బి. ఎన్. రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ప్రమోషన్‌లో తెలంగాణా వారికి న్యాయం జరిగిందని అన్నారు.

హనుమకొండ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ దృఢ సంకల్పంతో, ప్రత్యేక తెలంగాణా సాధనకు కృషి జరగాలని అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు ప్రసంగిస్తూ కోటిన్నర జనాభాగల తెలంగాణాకు ప్రత్యేక రాష్ట్రం వుండాలనిఅన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి శాసన సభ్యుడు శ్రీ బద్రివిశాల్‌పిట్టి రిపబ్లికన్ పార్టీ నాయకురాలు శ్రీమతి ఈశ్వరీ బాయ్ ప్రభృతులు హాజరయ్యారు.

కొత్తసంస్థ ప్రగతిసమితి

అధ్యక్షుడిగా శ్రీ ఇ. భవానీ ప్రసాద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: దేశం ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొనడానికి మేధావుల, కార్మికుల రైతుల, ప్రజల సమీకరించడానికి ప్రగతి సమితి అనే సంస్థ ఏర్పడింది. ఎం. ఎల్. ఎ. క్వార్టర్సులో ఏర్పాటయిన సమావేశంలో ఈ సంస్థ ఆవిర్భవించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానికి సమావేశంవారు తోడ్పడ్తారు. రాష్ట్రంలో కులంచేళ్ళుతన్నుకు పోయిందని స్వార్థపరులు ప్రజా సేవారంగంలో ప్రవేశించి ఉన్నారని ఈ పరిస్థితులలో సోషలిస్టు కార్యక్రమం ఆచరణ సాధ్యమా అన్న అంశాన్ని సమావేశం వారు ఆలోచించవలసి తీర్మానంలో పేర్కొన్నారు.

పంచాయితీరాజ్య సంస్థలలోను, సహకార సంస్థలలోను గల అవినీతి పద్ధతులను సమావేశం వారు తీర్మానంలో పేర్కొన్నారు.

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను సమావేశంలో చర్చించారు. జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రజలు నిరిపిగా పాల్గొనాలన్నారు.

స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యూలరిజంలు లక్ష్యంగా ప్రగతి సమితి ఏర్పాటయింది. లక్ష్యసాధనకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని బలపరచాలని నిర్ణయించారు.

శ్రీ ఇ. భవానీప్రసాద్ (ఎ. పి. సి. సి. మాజీ కార్యదర్శి) అధ్యక్షులుగా ఎన్నికయినారు. శ్రీ వి. పి. రామారావు ఎం. ఎల్. సి., శ్రీ ఎ. శ్రీరాములు ప్రధాన కార్యదర్శులు.

రావ.దాస్ మోటారుటాన్స్‌పోర్ట్ చే పక్షణాధికై రు. 51 వేల సమర్పణ

కాకినాడ, జనవరి 9: ఇక్కడ శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆవరణలో ఇటీవల జరిగిన ఒక సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు రు. 54548.55 రక్షణ నిధికి సమర్పించారు.

కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ డి. ఎన్. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. సభకు పంచాయతీరాజ్య శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహిస్తూ, ఉదారమైన కార్యక్రమాలతో కంపెనీ ముందుకు రావడం ముదావహమన్నారు.

కంపెనీ డైరెక్టర్ శ్రీ కె. వి. ఆర్. చౌదరి తమ సంస్థల, సిబ్బంది, కార్మికుల తరపున యీ క్రింది మొత్తాల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. రామదాసు మోటారు సంస్థ యజమానులు రు. 15 వేలు, సిబ్బంది కార్మికులు రు. 7749.32, శ్రీ గోపాల్ ఆటో సర్వీస్ యజమానులు రు. 5 వేలు సిబ్బంది రు. 1683.23.

తూర్పు గోదావరి జిల్లా మోటారు కార్మిక్ తరపున శ్రీ నండే సత్యనారాయణమూర్తి రు. 25116 లకు చెక్కును అందజేశారు.

ముఖ్యమంత్రి యీ చెక్కులను స్వీకరిస్తూ ప్రజలు తమ స్థాయికి తగినట్లుగా విరాళాలు అందజేసి, రక్షణ నిధి సమర్పణలో ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ తీసిపోలదని బుజాలు చేయాలని కోరారు.

మార్కండేయ హోరియంటల్ కాలేజి

ఆకిరిపల్లి: కృష్ణాజిల్లా ఆకిరిపల్లిలోని శ్రీ మార్కండేయ హోరియంటల్ కాలేజీ యజమానులు, సిబ్బంది, విద్యార్థులు రు. 508.50 రక్షణ నిధికి పంపారు.

గుడివాడ థియేటర్లు

గుడివాడ, జనవరి 5: గుడివాడ పట్టణంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర సినిమాహాలు రూ 373—75 పై., శ్రీనివాస సినిమా హాలు రూ 352—20 పై., శ్రీ శరత్ టాకీస్ రూ 616—80 పైలు రక్షణ నిధికి స్థానికఆర్. డి. ఒ. శ్రీ ఎన్. వి. హెచ్. శాస్త్రికి చెక్కులు ద్వారా అందజేశారు.

ఈ మొత్తము డిసెంబరు 13వ తేదీన మొదటి ఆట కలక్షనుల వల్ల వసూలు చేసినవి. (స్వ. వి)

రేపల్లె

రేపల్లె, జనవరి: రక్షణ నిధికి అయోధ్యా బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒక రోజు జీతమును రు 366—00 ప్రధానోపాధ్యాయిని కుమారి కె. రాజేశ్వరి ప్రధానికి పంపారు. రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజి ఎన్. సి. సి. కేడెట్లు తమ రెండు రోజుల బత్తెమును ప్రజల నుండి ఎన్. సి. సి. బోధకుడు శ్రీ ఎన్. ఎన్. కె. సూరి ఆధ్వర్యమున వసూలు చేసిన విరాళము. జూనియర్ కాలేజీ అధ్యాపక బృందము ఒక రోజు జీతమును మొత్తం రు 1000లు క్రింద ప్రధానముగా రు 500లు ప్రిన్సిపాల్ శ్రీ పి. ఆంజనేయ ప్రసాద్ ప్రధానికి పంపారు. రేపల్లె మున్సిపల్ చైర్మన్ డాక్టరు మైనేని సీతారామయ్య కవున్సిలరు ఒకనెల తమగౌరవ వేతనమును రక్షణ నిధికి వాగ్దాన మొనరించారు. మున్సిపల్ సిబ్బంది ఒకరోజు వేతనమును రక్షణ నిధికి ఇచ్చారు. (స్వ.వి)

నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘము కార్యవర్గం తమ సిబ్బంది నుండి ఒకరోజు వేతనాన్ని రు 310 రక్షణ నిధికి నిరాటంగా ఇవ్వటానికి నిర్ణయించారు.

రాజమండ్రి కలవ కార్మిక సంఘం

రాజమండ్రి కలవ కార్మిక సంఘము వార్షిక సమావేశము, కలవ వర్తక సంఘం హాలులో యీ మధ్య శ్రీ మంచిరాజు చంద్రశేఖరం అధ్యక్షతను జరిగింది.

జాతీయ రక్షణ నిధికి తలకొక రూపాయి చొప్పున తమ సంఘం తరపున రు 400 విరాళమివ్వ తీర్మానించారు.

1972 సం.కు యీ క్రింది కార్యనిర్వాహకులను ఎన్నుకున్నారు. శ్రీ గంటి కృష్ణమూర్తి (అధ్యక్షుడు), శ్రీ పాలరాములు (ఉపాధ్యక్షులు) శ్రీ గొడ్డబ్రహ్మం (కార్యదర్శి) శ్రీ పట్టీల సూర్యనారాయణ (సహకార్యదర్శి), శ్రీ గంద్రోతు శ్రీరాములు (కోశాధికారి), సర్వశ్రీ తేపరపల్లి కొండయ్య, ఎర్రెడ్డి అప్పలస్వామి రెడ్డి, రాకర బాపయ్య, శ్రీమతి పూడి అప్పయమ్మ, శ్రీమతి పాలమూరి పల్లమ్మ (సభ్యులు) 1971 సం. జమా ఖర్చుల లెక్కలు ఆమోదించారు.

సర్వశ్రీ ఎలమంచిలి కృష్ణమూర్తి, బెహరం రామస్వామి. కుసుమ నాగన్న, పందిరాజ చంద్రశేఖరం, గంటి కృష్ణమూర్తి ప్రసంగించారు. (స్వ.వి)

బోళ్లపాడు గ్రామం

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా బోళ్లపాడు గ్రామ కాకాని యువజన కాంగ్రెస్ సంఘమువారు దేశరక్షణ నిధికి రు 116లు యిచ్చుటకు మరియు గ్రామస్థుల నుండి రక్షణ నిధికి మరి కొంత ధనమును సమకూర్చుటకు నిర్ణయించారు.

తాళ్ళపాలెం విద్యార్థులచే రు. 116 ల విరాళం

విశాఖజిల్లా, తాళ్ళపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు జాతీయ రక్షణ నిధికి రు. 116 మూలు చేసి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి పంపదల్చినది.

జిల్లా కాంగ్రెస్ సంఘాలలో హరిజన, గిరిజన అల్పసంఖ్యాక వర్గాలకు ఎక్కువ స్థానాలు

అధ్యక్షుడు ఇస్మాయిల్ ప్రకటన : సభ్యుల పేర్లు వెల్లడి

హైదరాబాద్, జనవరి 10 : ఆంధ్రప్రదేశ్‌లో ఆయా జిల్లాల తాత్కాలిక కాంగ్రెస్ సంఘాల నిర్మాణంలో నూటికి 60 స్థానాల వరకు, హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల, మహిళ, కార్మిక యువజన వర్గాలకు ప్రాతినిధ్యం ఇవ్వబడిందని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ ఇవాళ ఉదయం 10.30 గంటలకు 14 జిల్లాల కాంగ్రెస్ సభ్యుల జాబితాలను గాంధి భవనములో పత్రికలవారికి అందజేస్తూ చెప్పారు.

చిత్తూరు, కర్నూలు ఖమ్మం వంటి తగాదాలు ఉన్న జిల్లాల సభ్యుల జాబితాలు ఈ సాయంత్రానికి చేయగలమన్నారు. హైదరాబాదు, విజయవాడ నగర కాంగ్రెస్ సంఘాల సభ్యుల పేర్లు 12వ తేదీన ఢిల్లీనుంచి వచ్చాక ప్రకటించగలమని అన్నారు.

జిల్లాసంఘాల నిర్మాణంలో న్యాయవాదులు, వైద్యులు, ఇతర మేధావి వర్గాల ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగిందన్నారు.

మహిళలకు రెండు జిల్లాలలో అధ్యక్ష పదవులు, మున్సిపాలకు రెండు జిల్లాలలో అధ్యక్ష పదవులు, వెనుకబడిన వర్గాలకు మూడు జిల్లాలలో అధ్యక్ష పదవులు ఇవ్వడవైనదని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

సభ్యిమ గోదావరి జిల్లాకాంగ్రెసు అధ్యక్ష పదవి శ్రీమతి ఆనంట కళావతికి ఇవ్వబడిందన్నారు. గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్ష పదవి పురపాలకసంఘ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. సదార్‌కు ఇచ్చినట్లు చెప్పారు.

జిల్లాకాంగ్రెసు అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శి కోశాధికారి పదవులను నిర్వహించేవారు ఎన్నికల తతంగంలో మునిగి తేలవలసి ఉన్నందున శాసనసభ్యత్వాలకు దరఖాస్తు చేయలేదని నిషేధించడమైనదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో కూడా ఒక నిర్ణయం చేసే ఏర్పాటు లేదు ప్రకటింపబడగలదని చెప్పారు.

శ్రీకాకుళం జిల్లా

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు తాత్కాలిక సంఘ అధ్యక్షులుగా వెనుకబడిన వర్గానికి చెంది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న శ్రీకునిసెట్టి వెంకటనారాయణదొరకుఇచ్చారు. ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. రిమ్మన్‌ఖాన్, శ్రీ పి. వి. శాస్త్రి, గార్లను నియమించడమైనదని కార్యదర్శులుగా శ్రీ ఇప్పిలి జోగారావు, జి. ఉమామహేశ్వరరావు కోశాధికారి శ్రీ పి. రాజశేఖరం నియమించబడినారని శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

జిల్లాకాంగ్రెసు సభ్యులుగా ఈ క్రింది వారు నియమితులైనారు :—

శ్రీయుతులు అల్లు ఎర్రుకునాయుడు, డా. బి. ఎన్. నారాయణ, వి. కోటేశ్వరరావు, జె. సత్యన్నారాయణ, చెలికాని కృష్ణారావు, దివ్వల మూరిదొర (గిరిజన), బి. నరసింధాలు నాయుడు (గిరిజన), ఎన్. గోపాలరావు (గిరిజన), కె. నరసయ్య (హరిజన), ఒ. నరసింహులు (హరిజన), కె. యోగానందరావు, డి. బుచ్చినాయుడు, టి. కృష్ణదేవరాయులు (జాలరి) ఎన్. లోకనాథం, ఎల్. ఎన్. పాణిగ్రాహి (ఒరియా), సిహెచ్. శ్యామలరావు (యు. కా.) వి. ఎల్. నాయుడు డి. కృష్ణమూర్తిరాజు (దేవునిపాలవలస), పి. వి. అప్పలనాయుడు వి. సూర్యనారాయణ, లుకలాల్ లక్ష్మణదాసు, బి. సరోజినమ్మ, డి. అన్నపూర్ణమ్మ, (మొత్తం 20 మంది).

విశాఖ జిల్లా

విశాఖపట్నంజిల్లా కాంగ్రెస్ సంఘ అధ్యక్షులుగా న్యాయవాది శ్రీ కె. వెంకటరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యు. సూర్యనారాయణరాజు, టి. వీరభద్రరావు (అల్పసంఖ్యాకవర్గం), కార్యదర్శులుగా శ్రీ ఆరాధ్యుల అప్పారావు, పి. వి. రామనరసింగరావు, కోశాధికారిగా ఎన్. ఆచ్చిరాజు (వెనుకబడినవర్గం) నియమించబడినారు.

ఈ క్రిందివారు జిల్లాకాంగ్రెసు సభ్యులుగా ఉంటారు :—

శ్రీయుతులు ఆర్. సీతారామరాజు, డి. విజయరావుగారాజు, ఆర్. ఎన్. నూర్యనారాయణరాజు, ఎం. పుత్రరాజు, డి. వెంకయ్య అసే బుల్లిపొర, శ్రీమతి బి. లక్ష్మీధరమ్మరాం, ఎన్. బి. దుక్కు (గిరిజన్), ఎం. సత్యం (హరిజన), టి. ఎం. నాయుడు (కార్మిక కాంగ్రెస్) బి బులాల్, చిక్కాల రామారావు, ఎన్. సత్యనారాయణ (వెనుకబడిన వర్గం), శ్రీమతి లింగం సీతాదేవి, గొర్రెపాటి బుచ్చిబాస్పారావు (శాసన సభ్యుడు), కొమ్మూరి అప్పుడుదొర (శాసన సభ్యుడు) వచలపు పాలవెల్లి (శాసనసభ్యుడు) జి. వి. రమణ (విశాఖ పురపాలక సంఘం) ఇలపకుర్తి సత్యనారాయణ బి. దక్షిణామూర్తి, కె. సూర్యనారాయణ, పై. సమశ్శివయ్య, ఎ. అప్పన్నదొర, (ద్రోణంరాజు సత్యనారాయణ, (మొత్తము 29 మంది).

తూర్పుగోదావరిజిల్లా

మాజీ శాసనసభ్యుడు శ్రీ రామెళ్ల తిరుపతిరావుదొరవారిని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగానూ, ఉపాధ్యక్షులుగా రాజోలు తాలూకా వాస్తవ్యులు శ్రీ పి. సూర్యనారాయణ, పెద్దపురం తాలూకా గెడ్డనపల్లి వాస్తవ్యులు శ్రీ పంతం రాజారావు కార్యదర్శులుగా, రాజానగరం తాలూకా తూరంగి వాస్తవ్యులు శ్రీ వేగేశన అప్పల నరసింగరాజు, రాజమండ్రి వాస్తవ్యులు నాంబ్రాహ్మణులు శ్రీ చెన్నాడ నరసతాపు, కోశాధికారిగా కాకినాడ వాస్తవ్యులు ఎస్. కె. మొహిద్దీన్‌లు నియమించబడ్డారు.

జిల్లాకాంగ్రెసు సభ్యులుగా క్రింది వారు ఉంటారు :—

శ్రీయుతులు ఎనుముల జ పిరాజు (రాజోలు తాలూకా), గంటి రామగోపాలం (అమలాపురం తాలూకా), సజ్జల వెంకటరావు (ముమ్మిడివరం తాలూకా), కోమూరి రామకృష్ణరాజు (కొత్తపేట తాలూకా), నలాది తాతయ్యనాయుడు (అలంపురం సబ్‌తాలూకా), ఉండవల్లి సత్యనారాయణమూర్తి (శాసనమండలి సభ్యుడు రామచంద్రపురం తాలూకా) కాండ్రు వీరన్న (శాసనసభ్యుడు) బి. వి. లక్ష్మీపతిరావు (పెద్దాపురం తాలూకా), వారపుల జోగిరాజు (పత్తిపాడు తాలూకా) పీకేటి రాజబాబయ్య (పెద్దాపురంతాలూకా) పంతానారాయణమూర్తి (తుని తాలూకా), పుప్రగడ భీమరాజు (రాజానగరం పంచాయతీ సమితి అధ్యక్షుడు), పి పుల్లంరాజు (అమలాపురం తాలూకా) గూడాల వెంకటరత్నం (నరసాపురం తాలూకా) శ్రీమతి పమిడిపల్లి (నరసాపురం తాలూకా), రాజమండ్రి తాలూకా) పరి [illegible] (పిఠాపురం [illegible] ప్రకాశరావు [illegible]) [illegible]

గుంటూరుజిల్లా

అధ్యక్షులు ఎస్. ఎం. సలాద్ (గుంటూరు) ఉపాధ్యక్షులు శ్రీమతి సిహెచ్. లలితకుమారి (దుగ్గిరాల), శ్రీ కత్తినరసింహారావు (పెత్తగుంటూరు), కార్యదర్శులు : శ్రీ నాదం జగన్నాథరావు (ప్రీడీరు—రేపల్లె), శ్రీ అప్పటు సుబ్బారెడ్డి (తెనాలి), కోశాధికారి : శ్రీ కె. కృష్ణారావు (పొన్నూరు).

సభ్యులు : శ్రీయుతులు చన్ను శ్రీమన్నారాయణ (పల్లెకొల్లు—కొత్తపాళెం), జె. పాండురంగారావు (గుంటూరు యూత్ కాంగ్రెస్), ఎస్. విలియమ్స్ (పత్తిపుల్ల), ఎస్. జోసెఫ్ (గుంటూరు), లంకపల్లి రాఘవయ్య (పెరవలి హరిజన), ఎం. నాగయ్య (సర్వంచ్ వినుకొండతా.) భద్రయ్య (కుంకలగుంటు, సర్వారపుపేట

(మిగతా 3 వ కాలంలో)

ముఖ్యమైన వార్త!

సింగర్ మేజర్ వెదర్ ప్రూఫ్, 5 యేండ్ల గ్యారంటీ ప్రఖ్యాత 1972 మోడల్ దీనిని ఇప్పుడు కేవలం రు. 70/— వంతున మాత్రమే పొందవచ్చును. ఇప్పటి ఆర్డర్ల ప్రకారం నిల్వలు. బంగారు వన్నె కాబినెట్‌లో కలర్డ్ డైల్ మరియు హై ఫ్రీక్వెన్సీ యంత్రంతో ఆటోమాటిక్. తగ్గింపు ధర రు. 260/— మాత్రమే. కొనగోలుదార్లు పూర్తి పేరు, పరిపూర్ణ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయబడును. పరిశీలన పార్సిల్ ద్వారా పంపబడును.

GERMAN AGENCIES
Lodhinager, Delhi—31

IBM COMPUTER COURSES AT
VISHAKAPATNAM & GUNTUR

AUTOCODER COMPUTER PROGRAMMING OF IBM 1401- 1460-1410 Computer Series. Complete Practical & Theoretical Training by Experts. Fees Rs. 450/—(Payable in instalments). Batches starting on 1/3—1—72.
Full-time Batch: Duration One Month.
Part-time Batch: Duration Three months.
Minimum Qualification P. U. C.

IBM PUNCH OPERATORS COURSE
Learn on latest IBM 024 Electronic Machine
Duration: 3 months Fees Rs. 225/— (Payable in Instalments Min mum Qualification S S L C.
For further details contact
BUREAU OF DATA PROCESSING SYSTEMS
Dwaraka Lodge, Opposiite Collector's Office, Maharanipeta VISAKHAPATNAM—2.
4th Line, 2nd Cross Brodipet. GUNTUR—2.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 222

క్రింద వివరించిన పనులకు 3—2—1972 సా: 3 గంటల వరకు సీలు చేసిన టెండర్లను ఈ క్రింది సంతకపు దారుడు కోరుతున్నారు.

వ.నెం.	పని పేరు	సుమారు పరిమాణము	సుమారు విలువ	ధరావతు
1.	విజయవాడ—కడియంసెక్షన్—టర్నిలఫ్ట్ యొక్క స్ట్రెంథ్ పార్టీల మీద రైల్ జాయింట్లు వెల్డింగ్ పని.	జాయింట్ల సంఖ్య 356	రు. 11,000	రు 275
2.	కడియం—వాల్తేరుసెక్షన్ టర్నిలఫ్ట్ యొక్క స్ట్రెంథ్ పార్టీల మీద రైల్ జాయింట్లు వెల్డింగ్ పని (రెండు బటములు మాత్రం.)	600	18,000	450

టెండర్లను ఈ క్రింది సంతకపుదారునినుండి పొందిన నిర్ణీత ఫారములలో దాఖలు చేయవలెను. టెండరు ఫారములఖరీదు రు: 10 (తిరిగియివ్వబడదు) [illegible] ఆఫీసు పనివేళలలో 1—2—72 వరకు లోకోమోటివ్ ఫోర్మన్, సికింద్రాబాద్, డివిజనల్ పి. మాస్టర్, విజయవాడ లేక దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, వ్యయసీదును పొందగలరు. టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చవలెను. అభ్యర్థనలలో టెండరర్లు తమపూర్తి చిరునామా వ్రాయవలెను. టెండరు ఫారములు 28—1—72 కు తర్వాత పోస్టులో పంపరు.

టెండరు ఫారముల జారీకి ఆఖరు తేది ..... 1—2—72 సా: 5 గం.
ధరావతుడబ్బుచెల్లించుటకుఆఖరు తేది ..... 2—2—72 సా: 3 గం
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది ..... 3—2—72 సా: 3 గం
టెండర్లు తెరచు తేదీ, సమయము ..... 3—2—72 సా: 3.30 గం

డివిజనల్ సూపరింటెండెంట్,
వర్క్స్ బ్రాంచి, విజయవాడ

Pub 444/71

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 223

ఈ క్రింద వివరించిన పనులకు 5—2—72 సా. 3 గంటల వరకు ఈ క్రింది సంతకపు దారునిచే సీలుచేసిన టెండర్లు స్వీకరించబడును.

వ.నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావతు
1.	గజ్జలకొండ—మంచినీటి సౌకర్యము కొరకు 100 ఎం.ఎం వ్యాసము గల ట్యూబ్ వెల్ ఏర్పాటు.	రు. 1300	రు 33
2.	నుదురుపాడు — డిటో —	1300	33
3.	వినుకొండ — డిటో —	1300	33
4.	పిరంగిపురం — డిటో —	1300	33
5.	అంబావురం — డిటో —	1300	33

(ఐదు బటములు మాత్రము)

పైపనులు వేరువేరు ప్రత్యేకము. ఒక్కొక్క పనికి దేర్పరుచు టెండరు ఫారములో టెండర్లు దాఖలు చేయవలెను. నిర్ణీత టెండరుఫారములను రు 10 వంతున ఒక్కొక్క [illegible] నగిదుగా 3—2—72 వరకు చీఫ్ క్యాషియర్, సికింద్రాబాద్, డివిజన్ క్యాషియర్, (1) విజయవాడ, లేక దక్షిణమధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరుకైనను చెల్లించి, (తిరిగి యివ్వబడదు), కమీషనీదును అభ్యర్థనకు జతచేసి ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసులో దాఖలు చేసి పొందవచ్చును. అభ్యర్థనలలో టెండరర్లు తమపూర్తి చిరునామా వ్రాయవలెను టెండర్లు పోస్టు ద్వారా 31—1—72కు తర్వాత పంపబడవు.

టెండరు ఫారములు జారీకి ఆఖరు తేది ..... 3—2—72 సా: 1 గం
ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది ..... 4—2—72 సా: 3 గం
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది ..... 5—2—72 సా: 3 గం
టెండర్లు తెరచుతేదీ, సమయము ..... 5—2—72 సా: 3.30 గం

డివిజనల్ సూపరింటెండెంట్,
వర్క్స్ బ్రాంచి, విజయవాడ

Pub. 445/71

రాష్ట్ర పెట్రోల్డు కులాల సహకార గృహనిర్మాణ సమాఖ్య కృషి

— శ్రీ వేణుగోపాల్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను 21,020 గృహాల నిర్మాణానికిగాను రు. 37,83,600 లను ఆంధ్రప్రదేశ్ పెట్రోల్డు కులాలు, గిరిజన సహకార గృహ నిర్మాణ సంఘాల సమాఖ్య అందజేసింది.

గృహ నిర్మాణాలకు అడ్వాన్సుల విషయంలో పరిస్థితిని పై సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీవేణుగోపాల్ ఈ సమాఖ్య ఆదిలో పెట్రోల్డు కులాలకు, గిరిజనులకు, షీడ్యూల్డు చేయబడిన తెగలకు మాత్రమే ఉద్దేశించబడిందనీ, కాని తరువాత ప్రభుత్వం, ఎస్. బి. సి. (జీవిత బీమా సంస్థ)నుంచి అభిలషించే నిధులలో 15 శాతం క్షురవృత్తిదారులకు, రజకులకు, కుమ్మరులకు, గీత పనివారికి, బెస్తలకు, తదితర వృత్తుల వర్గాలకు కేటాయించాలని ఆదేశించిందనీ అన్నారు.

ఈ సంవత్సరం, రాష్ట్రం మొత్తంమీద, 55,546 గృహాలను రు 10 కోట్ల ఖర్చుతో నిర్మించటానికి నిలువుతుందనీ, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణాలకు కేటాయింపు 7:4:9 నిష్పత్తులో వుండనీ అన్నారు. దానికి అనుగుణంగా, రు. 10 కోట్లను విభాగించటం జరిగింది. ప్రయోజనం పొందే ప్రతి ఒక్కరూ 20 ఏండ్లపై మూడు వాయిదాలలో, సంవత్సరానికి 7 శాతం వడ్డీతో జీవిత బీమా సంస్థకు చెల్లించవలసి వుంటుంది. వారు 10 రూపాయలు నాటా ధనం కూడా చెల్లించాలి.

10 సంవత్సరాలలో 4 లక్షల ఇండ్లు కట్టటం సమాఖ్య లక్ష్యమనీ, అందుకొరకు జీవిత బీమా సంస్థ రానున్న సంవత్సరాలలో, ఇతోధికంగా నిధులు సమకూర్చగలదని ఆశిస్తున్నామనీ ఆయన పేర్కొన్నారు.

గవర్నరు కొత్త సర్కులర్

కాకినాడ, జనవరి 10: జగపతినగరం పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ యల్లపు పరసరావు, ఉపసర్పంచ్‌గా శ్రీ కె. చిన్నారావు ఎన్నికైనారు.

(6 వ కాలం తరువాయి)

తాలూకా), జి. గంగాధరరెడ్డి (మంగళగిరి) నంద్యాల కోటిరెడ్డి (నర్సరావుపేట), నల్లపునేని కోటేశ్వరరావు (నల్లపాడు), గుంటూరు

ఆరోగ్యంగా వుండేం
దుకుమార్గ దర్శకులు
డా. రాయ్
(Govt. Regd.)
సెక్స్ స్పెషలిస్ట్
(గుప్తంగా సమాధానములు) సంప్ర
దించు వేళలు: ఉ.8-1, సా.4-9.30
రాయ్ మెడికల్ హాల్
అరుంకార్టాక్స్ ఎదుట, విజయవాడ-3

ఉచితం ! ఉచితం ! ఉచితం !

తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాత అవుషధం మూడు రోజులలోనే మచ్చల -రంగును మార్చివేసి మామూలు చర్మము యొక్క రంగుకు మార్చివేయును. సైన్యాత మందు ప్రచారంకోసం ఉచితంగా అమ్మబడును. వెంటనే వ్రాయండి.

Nagina Chikitsalaya [NT]
P O. Katri Sari (Gaya)

తెలుగు సందేశాలతో
సంక్రాంతి
గ్రీటింగ్ కార్డులు

వ్యవధి తక్కువగా వున్నందున మేమే నరాసరి మద్రాసునుంచి రిటైలు డీలర్లకు కార్డులను నకాలంలో పంపడం కష్టం కావచ్చు. కనుక విజయవాడలో మా కార్డులను రిటైలు డీలర్లకు అమ్మడానికి ఏర్పాటులు చేశాము. మేము ఇచ్చిన్నట్టే వీరు కమీషన్ పద్ధతిపై డీలర్లకు అమ్మగలరు. విజయవాడ పరిసర ప్రాంతాలలోనివారు వెంటనే కార్డులు కావాలంటే స్వయంగాగాని, లేదా మనిషిని పంపిగాని ఈ కింది వారిని కలుసుకోవాలని మనవి.

THE MODERN NEWS AGENCY
(మోడరన్ న్యూస్ ఏజెన్సీ)
Buckinghampet, Vijayawada-2

నేరుగా విజయవాడ వెళ్లలేని వారు, పోస్టులోనే కార్డులు తెప్పించుకోదలచినవారు మాత్రం తప్పక మాకే వ్రాయాలి.

Script Arts
8, State Bank St. P.B. No. 2248
Mount Road, MADRAS-2.

శ్రీమతి ఇందిరాగాంధి, లక్నోలో ఈ నెల 6వ తేదీ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (లక్నో డివిజన్) కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

కేంద్రంపై కరుణానిధి ఆరోపణ "అసంబద్ధం"

సింప్సన్ గ్రూప్ కంపెనీల వ్యవహారాలలో కేంద్ర ప్రమేయానికి ఖాదిల్కార్ సమర్థన

న్యూఢిల్లీ, జనవరి 10: సింప్సన్ గ్రూప్ కంపెనీల వ్యవహారంలో కేంద్రం జోక్యం, రాజకీయ జోక్యమని తమిళనాడు ముఖ్యమంత్రి చేసిన ఆరోపణ అసంబద్ధంగా ఉన్నదనీ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నిన్న ఖండించారు.

ఉత్పత్తి అవిచ్ఛిన్నంగా కొనసాగాలన్న కేంద్రప్రభుత్వం లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగం పరిశ్రమలను, ప్రభుత్వరంగం పరిశ్రమలను కూడా క్రమబద్ధం చేయవలసి ఉన్నదని శ్రీ ఖాదిల్కార్ అన్నారు.

సింప్సన్ గ్రూపు కంపెనీలలో కార్మిక అశాంతిని కేవలం ఉత్పత్తిని దెబ్బతీసే వివాదంగా తాము భావిస్తున్నామనీ, ఉత్పత్తిని తిరిగి ఎలా ప్రారంభించాలన్నదే ప్రధాన సమస్య అనీ కార్మిక మంత్రి చెప్పారు.

కార్మికుల సమ్మె స్నేహపూర్వకంగా పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ ఖాదిల్కార్ సింప్సన్ గ్రూప్ కంపెనీల అధ్యక్షుడు శ్రీ శివశైలంతో చర్చలు జరిపిన అనంతరము నిన్న ఉదయం తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ కె. మాధవన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మూడు ప్రధాన జాతీయ కార్మిక సంఘాల తరపున శ్రీయుతులు జి. రామానుజం (ఐ. ఎన్. టి. యు. సి.) శ్రీ పి. రామమూర్తి (సి. ఐ. టి. యు.) ఎం. కళ్యాణసుందరం (ఎ. ఐ. టి. యు.సి.) ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధిని నేడు కలుసుకోవాలని ఈ చర్చల ఫలితముగా అంగీకరించడం జరిగింది.

బంగ్లాదేశ్‌కు గుర్తింపు: సమద్ ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 10 : ప్రపంచంలోని పెక్కు దేశాలు అతి త్వరలోనే బంగ్లాదేశ్‌ను గుర్తించగలవన్నఆశాభావాన్నిబంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్ సమద్ వెలిబుచ్చారు.

శ్రీ సమద్ మొన్న రాత్రి టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రపంచంలోని పెక్కు దేశాలు వాస్తవాన్ని గుర్తించాయనడానికి, ఆ దేశాల ప్రతినిధులు ఢాకాలో తమను కలుసుకోవడమే నిదర్శనమని అన్నారు.

దక్షిణ ఆసియా, ఆగ్నేయాసియా రాజ్యాలతో ఇతోధికమైన సహకార సంబంధాల కోసం బంగ్లాదేశ్ ఎదురుచూస్తోందని ఆయన చెప్పారు. పశ్చిమాసియాలోకు సంబంధించినంత వరకు అక్కడి దేశాలతో సంబంధాలు నెలకొల్పకోవడం అంత కష్టం కాదని తాను భావిస్తున్నానన్నారు.

భారత పర్యటనపై మీ అనుభూతి ఎలాంటిది అని అడుగగా, భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు రక్తంతో పునీతమయినాయని, వాణిజ్య రంగంలో భారత్‌తో సంబంధాలపట్ల శంకాగలవనీ ఆయన తెలిపారు.

షేక్ ముజిబుర్ రెహమాన్ విడుదలపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా 'షేక్ నాయకుడు, అధ్యక్షుడు, మా స్వాతంత్ర్యానికి ప్రతీక' అని ఆయన జవాబిచ్చారు. పాకిస్తాన్‌లో షేక్ నిర్బంధం అక్రమమని ఆయన అన్నారు.

చాద్‌బెట్‌ను వదిలే ప్రశ్నే లేదు

వాజపాయ్ ఉద్ఘాటన

రాజకోట్, జనవరి 10: కచ్ సరిహద్దు ఆవల మన సేనలు ఇటీవల విముక్తం చేసిన చాద్‌బెట్‌ను పాకిస్తాన్‌కు తిరిగి ఇచ్చే ప్రశ్నే లేదని, జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ పేర్కొన్నారు.

ఇటీవల ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణలు జరగరాదన్న ఉద్దేశ్యంతో ఒక అంతర్జాతీయ ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు ననుసరించి చాద్‌బెట్‌ను పాకిస్తాన్‌కు అప్పగించడం జరిగిందని, ఇప్పుడు పాకిస్తాన్ దురాక్రమణ జరిపింది గనుక ఆ తీర్పు రద్దయి పోయిందని ఆ ప్రాంతం మనదై పోయిందని ఆయన చెప్పారు.

సింధులో మనసేనలు విముక్తం చేసిన నగర్‌పార్కర్ గురించి ప్రస్తావిస్తూ, స్థానిక ప్రజల అభీష్టాలను మొదట తెలుసుకోవాలని ఆయన కోరారు.

నేడు ఏనోటవిన్నా
"హరే రామ
హరే కృష్ణ"
చిత్రంలోని పాటలే
వినవస్తున్నాయి
లోకంలో నున్నాంది!

పశ్చిమ రంగంలో భారత సైన్యాల ఉపసంహరణకు పరతులు

అంతర్జాతీయ పరిహద్దుపై సంతృప్తికరమైన పరిష్కారం కుదరాలని జగ్జీవన్‌రామ్ వెల్లడి

బొంబాయి, జనవరి 10: భారత—పాకిస్తాన్ దేశాల మధ్య అంతర్జాతీయ సరిహద్దు విషయమై సంతృప్తికరమైన పరిష్కారం కుదిరేవరకు పశ్చిమ రంగంలో భారత సైనిక దళాలు ఉన్నట్టనే ఉంటాయని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు ఇక్కడ స్పష్టం చేశారు.

"చర్చల ద్వారా అంతర్జాతీయ సరిహద్దు నిర్ణయించవలేందుకు మనం కృషి చేస్తాం" అని ఆయన అన్నారు. చర్చలలో మూడవ పక్షం వారిని చొప్పించే ప్రయత్నంవల్ల ప్రయోజనం ఉండదని అధ్యక్షులు శ్రీభుట్టో గ్రహించగలరన్న ఆశాభావాన్ని కూడా ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్‌తో 14 రోజుల యుద్ధంలో భారత సాయుధ బలాలు సాధించిన ఫలితాలకు దీటైనవి ప్రపంచ చరిత్రలోనే లేవు రక్షణ మంత్రి ఐ. ఎన్. ఎస్. అంగ్రేలో పశ్చిమ నౌకాదళం సిబ్బందిని అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

భారత నౌకా దళం చిట్టగాంగ్ నుంచి కరాచీవరకు ఆధిపత్యం నెరపుతున్నదని అభివర్ణిస్తూ శ్రీ జగ్జీవన్‌రామ్ ఇంకా ఇలా అన్నారు. దేశ గౌరవాన్ని నిల్పినందుకు యావజ్జాతి మీకు ఋణపడిఉన్నది. మీరు సాధించిన ఘన విజయానికి ప్రధాన మంత్రి తరపున, నా తరపున, భారత జాతి తరపున మిమ్మల్ని అభినందిస్తున్నాను."

యుద్ధంలో మరణించిన లేదా వికలాంగులైన సాయుధ సిబ్బంది కుటుంబాలకు శాయశక్తులా తోడ్పడేందుకు తమ శాఖ త్వరలో ఒక పథకాన్ని తయారు చేయగలదని శ్రీ జగ్జీవన్‌రామ్ చెప్పారు.

సాయుధ బలాల సిబ్బంది పిల్లలకు 24 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు విద్యా బుద్ధులు గరిపే బాధ్యతను స్వీకరించడ జరుగుతుందని కూడా ఆయన హామీ ఇచ్చారు.

రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ఐ. ఎన్. ఎస్. అంగ్రే వద్దకు రాగానే పశ్చిమ నౌకాదళం అధిపతి వైస్—అడ్మిరల్ ఎస్. ఎస్. కోహ్లీ ఆయనకు స్వాగతం చెప్పారు.

పరిస్థితిలో విశిష్టత

బంగ్లాదేశ్ విమోచనపై సోవియట్ వ్యాఖ్య

మాస్కో, జనవరి 10: జాతీయ విమోచన పోరాటంలో 7 కోట్ల మంది తూర్పు బెంగాలీలు సాధించిన ఘన విజయం 1971 అంతర్జాతీయ పరిస్థితిలో ఒక విశిష్టాంశమని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావా నిన్న అభివర్ణించింది.

ఈ ఏడుకోట్ల మందికి ఎన్నో సమస్యలు వున్నాయని, అయితే పరిస్థితిని మామూలు స్థితికి తీసుకొని రావడంలోను జాతీయ పునర్నిర్మాణంలోను వేగంగా పురోగతి జరుగుతున్నదని పత్రికా అంతర్జాతీయ వ్యవహారాల వ్యాఖ్యాత వితలీ కొరియొనొవ్ వ్రాశారు. భావికి పునాది ఆ దేశంలో ఇప్పుడు ఏర్పడిందని, ప్రభుత్వ శాఖల ఏర్పాటు జరిగిందని, జాతీయ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి చర్యలు గైకొనబడుతున్నాయని, మిత్రతత్వమయిన భారత్‌తో తాత్కాలికంగా తలదాచుకొన్న శరణార్థులు స్వస్థలాలకు తిరిగి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

మా అత్యంత శ్రేయోభిలాషి
మిత్రుడు, నిస్వార్థపరుడు మహావిష్ణు
పిక్చర్సు మేనేజింగ్ పార్టనర్ శ్రీ R.S
నారాయణ గారు 31-12-71 వ తేదీన
భార్య, బిడ్డలు, బంధుమిత్రులను
దుఃఖసాగరములో ముంచి
పరమపదించినారు. వారి ఆత్మకు
శాంతి కలుగు గాక!
ఇట్లు
శ్రీకుమారస్వామి పిక్చర్సు
విజయవాడ.





సిరుగుప్ప - ఉజ్వల భవిష్యత్తుగల ఒక గ్రామము

మైసూరు స్టేట్, బళ్లారి జిల్లాలోని సిరుగుప్ప మరియు కాంప్లి. సింధనూర్, మాన్వి, కర్తిగి, గంగావతి, తదితర పరిసర ప్రాంతాలు 1974 కోసం ఎదురు చూస్తున్నాయి.

అంటే, సిరుగుప్పవద్ద కొఠారీవారి క్రొత్త చెరుకుగడ నరుకు యంత్రాగారం (ప్లాంటు) ప్రారంభించబడగల సమయం కోసం. ఈ ప్రదేశాలలో చెరుకు పండించే 50,000 ల పైబడిన కుటుంబాలు తమ భవిష్యత్తుకు ఆశాపూరితంగా ఎదురు చూస్తున్నాయి. కొఠారీ షుగర్స్ వీరి జీవితాలను మరికొంచం మధురంగా చెయ్యగలవు.

కొఠారీవారి ఈ క్రొత్త యంత్రాగారం ప్రథమ దశలో రోజుకు 2,000 టన్నుల చెరుకుగడను, కడపటి దశలో రోజుకు 4,000 టన్నుల చెరుకు గడను నరకగల కెపాసిటి కలిగియుంటుంది. ఈ యంత్రాగారం ఖరీదు రు. 4 కోట్లు.

ఇది 2000 మందికి పని కల్పించడానికి తోడు ఈ ప్రాంతంలో చెరుకుగడ పండిస్తున్న 50,000 పై బడిన కుటుంబాలకు సాయపడగలదు.

కొఠారీ గ్రూపులో 3 బట్టల మిల్లులు, ఒక ఎరువుల ఫాక్టరీ, ఎరువుల అమ్మకపు సంస్థ, కాఫీ మరియు టీ ప్లాంటేషన్లు, కాఫీ క్యూరింగ్ వర్క్సు మరియు టెక్స్‌టయిల్ ఉపకరణలను ఉత్పత్తిచేసే ఒక ఇంజనీరింగ్ యూనిట్ ఉన్నాయి. కొఠారీ గ్రూప్ సంస్థలలో 20,000 ల మంది పనిచేస్తున్నారు. వీటిలో సాలుసరి రు. 30 కోట్ల వ్యాపారం జరుగుతున్నది.

కొఠారీ అండ్ సన్స్‌వారు స్థాపించేందుకు ప్లాను చేస్తున్న ఇతర ప్రణాళికలలో రు. 16 కోట్ల పెట్టుబడితో ఒక పైర్ ఫాక్టరీ, రు. 3 కోట్ల పెట్టుబడితో ఒక గడియారాల ఫాక్టరీ మరియు రు. 1 కోటి పెట్టుబడితో ఒక బ్రూయరీ ఉన్నాయి

కొఠారీ షుగర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ KS కొఠారీ బిల్డింగ్స్, 20, నుంగంబాక్కం హైరోడ్డు, మద్రాసు. 34

NAS-241 TG